ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 22, సెప్టెంబర్ 2026 16 పేజీలు



# త్వరలో సత్తుపల్లికి గోదావరి జలాలు

సత్తుపల్లి ట్రంకు పనులు సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకుందాం

25 రోజుల్లో ట్రంకు పనులు పూర్తి చేయాలి : మంత్రి తుమ్మల

16వ పేజీలో...





2వ పేజీలో...

## నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను..

# వేగవంతం చేయాలి

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 21: (ప్రభాతవార్త) రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ దివాకర ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

సీఎస్‌లో...

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి

2026-27లో భూసేకరణకు రూ.6వేల కోట్ల నిధులు విడుదల

అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు

# డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జాడేది..?

జిల్లాలో పేట్రేగిపోతున్న మెడికల్ షాపుల దందా?

వైద్యులను శాసించే స్థాయికి మెడికల్ షాపుల వ్యవహారం?

చిన్నపాటి రోగానికే రూ.వేలల్లో మందుల భారం

నిబంధనలకు విరుద్ధంగా హెచ్, హెచ్1 మందుల విక్రయాలపై ఆరోపణలు

ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్న అటాచ్డ్ మెడికల్ షాపుల వ్యవహారం

అరకొర తనిఖీలు.. ముందస్తు సమాచారాలపై విమర్శలు

అధికారులపై ముడుపుల ఆరోపణలు..

ఉన్నతాధికారులు స్పందించాలి




కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త : పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాలను ఆసరాగా చేసుకుని కొన్ని ప్రాంతాల్లో మెడికల్ షాపుల దందా సాగుతోందన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లే రోగికి వైద్య పరీక్షలు, మందుల అవసరాల పేరుతో అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై నిఘా పెట్టాల్సిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, తనిఖీలు అరకొరగా జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



16లో...

## గిరిజన ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ మంచి వేదిక

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

భద్రాచలం, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త): గిరిజనులు, గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే సేంద్రియ, అటవీ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి



16లో...

## ఖమ్మం జిల్లాలో 2,700 గణేష్ విగ్రహాల నిమజ్జనం

1,200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

## ఎస్సీ, ఎస్టీ సమస్యలపై కమిషన్ కొరడా!

భూ వివాదాలు.. ఉద్యోగ సమస్యలు.. అట్రాసిటీ కేసులపై ఆరా

2014 నుంచి 1,115 అట్రాసిటీ కేసులు..

51 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఎస్పీ నివేదిక

బ్యాక్‌లాగ్ పోస్టులు, ఉద్యోగుల సమస్యలపై శాఖలవారీగా వివరాలు సేకరణ

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. సీఎస్‌లో..

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

2026–27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు.

జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు.

భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ సిఈ వాసంతి, డిసిఎస్ఓ చందన్ కుమార్, ఇరిగేషన్ ఈఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

## కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం

## ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరి

## మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి



**కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి.సాయి కృష్ణారెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఇంటి పన్నులు, నీటి బిల్లులు సకాలంలో చెల్లించాలి...మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలని, అలాగే మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటికి సంబంధించిన నీటి కొళాయి బిల్లులను కూడా నిర్ణీత సమయం లో చెల్లించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు చెల్లించే పన్నులు, బిల్లుల ద్వారా సమకూరే ఆదాయం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్ర మాలకు, ప్రజలకు అందించే మౌలిక సేవలకు ఉపయోగపడుతుందని తెలిపారు. పన్నులు, నీటి బిల్లులు చెల్లించకుండా బకాయిలు ఉంచే వారిపై మున్సిపల్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి...మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని కమిషనర్ సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం, గడువు ముగిసిన లైసెన్స్‌తో వ్యాపారం కొనసాగించడం చేయరాదన్నారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై మున్సిపల్ చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరి... మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించుకునే వారు ముందుగానే బిల్డింగ్ పర్మిషన్ పొందాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేయడం వంటివి చేయరాదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రతపై ప్రజలు బాధ్యత వహించాలి...కల్లూరు మున్సిపాలిటీని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. రోడ్లపై, డ్రైనేజీల్లో, కాలువల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా సంబంధిత స్థల యజమానులు చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించి దోమల నివారణకు సహకరించాలని తెలిపారు. మన మున్సిపాలిటీ.. మన బాధ్యత...కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు ఇంటి పన్నులు, నీటి బిల్లులు సకాలంలో చెల్లించడం, ట్రేడ్ లైసెన్సులు పొందడం, భవన నిర్మాణాలకు ముందస్తు అనుమతులు తీసుకోవడం, పారిశుధ్య నిబంధనలు పాటించడం వంటి అంశాల్లో మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "మన మున్సిపాలిటీ – మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కోరారు.

# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, దోసపాటి శ్రీనివాసరావుల మనవడు పసుమర్తి పద్మ విహాన్ (అమెరికా) పుట్టినరోజు వేడుకలు కల్లూరు పట్టణంలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 200 మంది పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస శ్రీకాంత్, వీరస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు

**కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**




ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు డిమాండ్ చేశారు. గ్రీవెన్స్ డే లో సోమవారం కల్లూరు మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు మండలం మరియు మున్సిపాలిటీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలి అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అన్నారు. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను బదిలీ చేసే ప్రక్రియను ఆపాలి అన్నారు. పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయాలి అన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇప్పటివరకు రాలేదని వెంటనే అందించాలి అన్నారు. అయిదవ తరగతి పిల్లలకు ఇంగ్లీషు వర్క్ బుక్స్, మరియు లెక్కల పుస్తకాలు వెంటనే అందించాలి అన్నారు. వంట గదిలేని పాఠశాలల్లో వెంటనే వంట గదులు ఏర్పాటు చేయాలి అన్నారు. బాలికల ఉన్నత పాఠశాలకు సోలార్ పెన్సిల్ ఏర్పాటు చేయాలి అన్నారు. బాలికల అందరికీ సానిటరీ పాడ్స్ అందుబాటులో ఉంచాలి అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అన్నారు. అన్ని పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులను నియమించాలి అన్నారు. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను బదిలీ చేస్తే సహించేది లేదు అన్నారు. ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారని. ప్రభుత్వ పాఠశాల పట్ల విద్యాశాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి నశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొని, ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి, సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, వాటిని సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకుసూచనలుజారీ చేశారు.

## డామిట్... టార్గెట్ మిస్..!!

### నెలలో ఒకే ఇంట్లో రెండుసార్లు చోరీలకు యత్నం
### రెండుసార్లు ఒట్టి చేతులతోనే వెనుదిరిగిన దొంగలు
### తాళం పడిందా.. అంతే సంగతులంటున్న కాలనీవాసులు
### జేకే కార్మికవాడలో క్వార్టర్ నంబర్ 555లో భయాందోళనలు
### సింగరేణి సెక్యూరిటీకి పట్టదా.. పోలీసుల పెట్రోలింగ్ ఎక్కడ?

**ఇల్లందు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

సింగరేణి ఇల్లందు ఏరియాలోని జేకే కార్మికవాడలో క్వార్టర్ నంబర్ 555లో ఒకే నెలలో రెండుసార్లు చోరీకి యత్నం జరిగింది. అయితే రెండు సందర్భాల్లోనూ దొంగలకు ఏమీ దొరకకపోవడంతో ఒట్టి చేతులతోనే వెనుదిరిగారు. వరుస ఘటనలతో కాలనీవాసుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగలు సంచరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే ఇంట్లో రెండుసార్లు చోరీకి యత్నం జరగడం భద్రతా లోపాలను సూచిస్తోందని





స్థానికులు అంటున్నారు. క్వార్టర్ నంబర్ 555లో మొదటి ఘటన అనంతరం అప్రమత్తం కావాల్సి ఉన్నప్పటికీ, అదే ఇంటిని మరోసారి దొంగలు లక్ష్యంగా చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాత్రివేళ అనుమానాస్పద వ్యక్తుల సంచారం, కాలనీలో భద్రతా ఏర్పాట్లపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కార్మికవాడల్లో సెక్యూరిటీ వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది రాత్రివేళ నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారా? అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలు కార్మిక కుటుంబాల నుంచి వినిపిస్తున్నాయి. కాలనీలో పోలీసుల రాత్రి పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లోనూ గస్తీ నిర్వహించాలని, సింగరేణి సెక్యూరిటీ, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేసి ముందస్తుగా నేరాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లాలంటే కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు భయపడుతున్న నేపథ్యంలో క్వార్టర్ నంబర్ 555 ఘటనలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నారు. పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి పెట్రోలింగ్ పెంచి, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే నెలలో ఒకే ఇంటిపై రెండుసార్లు దొంగల కన్నుపడిన నేపథ్యంలో మూడోసారి అవకాశం రాకుండా సింగరేణి యాజమాన్యం, సెక్యూరిటీ విభాగం, పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి కార్మిక కుటుంబాలకు భద్రతా భరోసా కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సొసైటీ మాజీ చైర్మన్ గురవయ్య మృతి

**కారేపల్లి: సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

కారేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ వల్లభినేని గురవయ్య(83)సోమవారం మృతి చెందారు. సింగరేణి మండల విశ్వనాథపల్లికి చెందిన వల్లభినేని గురయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు,



ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు వల్లభినేని రామా రావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రవాణా శాఖ ఖమ్మం జిల్లా స బ ్ య ల ం గా కొనసాగారు. గురవయ్య మృతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు ఫోనులో పరామర్శించారు. మృత దేహాన్ని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు భాగం హేమంత రావు, గాంధీ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు, తాతా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సోందు, సీపీఎం నాయకులు రేగళ్ల మంగయ్య, సైదులు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## గుండెపోటుతో ఆర్ఎంపి వైద్యుడు మృతి

**కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పుల్లారావు (42) గుండెపోటుతో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. ముదిగొండ మండలం పెద్దమండవకు చెందిన పుల్లారావు 25 సంవత్సరాల క్రితం మాదారం గ్రామానికి వచ్చి ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్నాడు. పుల్లారావు మృతితో మాదారం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక సర్పంచ్ ఉమా నరేష్ తో పాటు పలువురు పుల్లారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుల్లారావుకు సంతానం లేకపోవడంతో ఒక బాబును దత్తత తీసుకొని భార్య నీల తో కలిసి మాదారంలో నివసిస్తున్నాడు. సుమారు రెండున్నర దశాబ్దాల పాటు మాదారం పరిసర ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవనందించిన పుల్లారావు ఆకస్మిక మరణం తీరని లోటని పలువురు అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుని స్వగ్రామం పెద్ద మండవ లో సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మట్టా దయానందుకు ఘన స్వాగతం
## చిన్నారులను ఆశీర్వదించిన దయానంద్



**తల్లాడ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు తల్లాడులోని వినాయకుడి విగ్రహాల నిర్వాహకులు స్వాగతం



పలికి ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య లు దయానందుతో ఆప్యాయంగా మాట్లాడి అర్చకుడితో ఆశీర్వచనాలు అందించారు వేమిశెట్టి నాగన్న కుటుంబ సభ్యులు వినాయకుడి విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు చేస్తుండగా మహిళలు ఆప్యాయంగా దయానందును సన్మానించి అభిమానం చాటుకున్నారు ఈ



కార్యక్రమంలో ఆర్యవైశ్యులు జవాజి నగేష్ దారా శ్రీను అనుములు సర్వేశ్వరరావు సతీష్ బుస్సా పురుషోత్తం మణికంఠ వేమిశెట్టి శంకర్ పాల్గొన్నారు దయానందును సన్మానించిన సర్పంచ్ పెరిక బస్టాండ్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మట్టా దయానందును తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కోడూరు రాము కొమ్మినేని రాముతో పాటు మహిళలు సన్మానించారు ఈ సందర్భంగా అక్కడి మహిళల ను నాయకులు దయానందుకు పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గొడుగునూరు లక్ష్మిరెడ్డి దగ్గుల భద్రారెడ్డి, ఎర్రి నరసింహారావు, గోవింద్ శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ రాయల రాము కోడూరు రాము ఆపద రామారావు పసుమర్తి హరీష్ మోనిక సిల్క్ యజమాని కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు




## విద్యుత్ఘాతానికి గురై కాంగ్రెస్ నేత మృతి

**మధిర సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫారం వరకు దాని ప్రయాణిస్తున్న ట్రాక్టర్ తగలడంతో విద్యుత్షాక్ కు గురై మండల పరిధిలోని రొంపిమల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ సోమవారం ఉదయం మృతి చెందారు. స్వతహాగా వ్యవసాయదారుడైన మృతుడు కూలీలను తీసుకువచ్చేందుకు ఆటోను ఎక్కి వెనకకు వెళ్లి తిప్పే క్రమంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యారు. అతనికి భార్య పిల్లలు ఉన్నారు. అప్పటివరకు కళ్ళముందే కనబడిన రమేష్ విగతజీవిగా మారడంతో గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సంఘటనపై మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రమేష్ మృతి పార్టీకి తీరని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు:ప్రమాదవశాత్తు మృతి చెందిన రమేష్ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం శెట్టి కిషోర్ పారుపల్లి విజయ్ కర్వేద రాంబాబు తదితరులు గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. యువకుడైన రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.

## కోదండ రామాలయంలో అన్నదానం

**తల్లాడ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



తల్లాడ పంచాయతీ శివారు నాయన పురం గ్రామంలో ఉన్న కోదండ రామస్వామి దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



అన్నదాన కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ రెడ్డి వీర మోహన్ రెడ్డి ప్రారంభించారు సందర్భంగా పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఉత్సవాల ముగింపు రోజు కావడంతో అర్చకుడు పరాంకుశ వికనాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ధర్మకర్తల సభ్యులు రెడ్ యం నారాయణరెడ్డి గోవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్రామిరెడ్డి వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నర్సి రెడ్డి పాల్గొన్నారు

## టేకుల తండాలో అదనపు ట్రాన్స్ఫార్మర్

**కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండాలో లో వోల్టేజ్ నివారణకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త లింగాల ఏ ఈ ఎన్.శ్రీనివాసులు సారధ్యంలో సిబ్బంది సోమవారం అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. లో వోల్టేజీతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండటంతో 25 కె వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి లో వోల్టేజీ సమస్యను పరి ష్కరించారు. దీంతో సర్పంచ్ జర్పలా రెడ్డి, ఉప సర్పంచ్ లకావత్ నంద, గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ బండారు నాగేశ్వరరావు, జూనియర్ లైన్మెన్ నాగరాజు, ఈఆర్టీ భూక్య కాశీరాం, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి. విజయ్ కుమార్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది బోడ వెంకటేష్ పాల్గొన్నారు.




## 'అక్షర కిరీటి' బిరుదుతో దుర్గాప్రసాదుకు సన్మానం



భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 176వ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో కవులు గుమ్మడపు దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు కవులను ఘనంగా సన్మానించారు. దుర్గాప్రసాద్ రచించిన 'సారా సర్దారులకు..' కవిత సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించింది.మద్యం వల్ల కుటుంబాల్లో ఏర్పడుతున్న సమస్యలను కవిత ద్వారా ఆయన వివరించారు.కుటుంబాల సంక్షేమం, సామాజిక భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కవిత ఉద్దేశమని తెలిపారు.కవితా రచనకు గుర్తింపుగా శ్రీశ్రీ కళావేదిక ఆయనకు 'అక్షర కిరీటి' బిరుదు ప్రదానం చేసింది.జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి, జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి ్మ, జిల్లా ప్రతినిధుల చేతుల మీదుగా సన్మాన పత్రం అందుకున్నారు.కవి సమ్మేళనంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తామని రాష్ట్ర కన్వీనర్ తోటమల్ల సురేష్‌బాబు తెలిపారు.కవులు అధిక సంఖ్యలో పాల్గొని తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తరించాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 21)

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత జపాన్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ అండ్ ఎక్స్పోజర్ విసిట్ పూర్తి చేసుకొని స్వదేశంకు తిరిగి వచ్చిన దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీలోనున్న పెదపాడు ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ను సోమవారం సన్మానించారు మండల పరిధిలోని కె దుమ్ముగూడెం గ్రామంలో సోమవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ జిల్లా బాధ్యుడు బొడ్డు నాగేశ్వరరావు ఐ ఈ ఆర్ పి జి సతీష్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ ను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్య అభివృద్ధికి మోహన్ కుమార్ విదేశాల్లో పర్యటించి అక్కడ పరిశీలించిన ప్రాథమిక విద్య శిక్షణా కార్యక్రమాలు మన విద్యార్థులకు విద్యాభివృద్ధికి ఉపయోగపడాలని మున్ముందు ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ మరెన్నో అవార్డులు పొందాలని తెలంగాణలో విద్య అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు.బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీఓ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ముసలిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు సింగారం వద్ద నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 30 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాలకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.అలాగే అనారోగ్యం, వైద్య ఖర్చులు వంటి ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 11 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం ఆర్థిక సహాయం అందించడానికే కాకుండా పేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా పనిచేస్తున్నా యని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజా ప్రతినిధు లు, అధికారులు సమన్వయ ంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల వేణు,మండల నాయకులు,మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, మందా నాగరాజు, పూణెం సురేందర్, బానోత్ పద్మ, ఉప సర్పంచ్ లు జయ, గుండె వెంకన్న, పొక్కుల రవి, పి ఆర్ ఏ ఈ చారి, మండల హౌసింగ్ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, నాయకులు , కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిసిఏ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

**ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు ఎస్సై మేడా ప్రసాద్**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త;

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమీపురం జి.సి.ఏ. యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద దాతలు పెరుమళ్ళ దారుగ, సంధ్య దంపతుల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎస్సై మేడా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి సన్నిధిలో భక్తులకు అన్నం పెట్టడం ఎంతో పవిత్రమైన సేవ అని అన్నారు. "అన్నదానం మహాదానం.. ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు" అని పేర్కొన్నారు. అన్నదానం ద్వారా ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడమే కాకుండా, మనలోని మానవత్వాన్ని చాటుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.భక్తి ఉన్న చోట సేవాభావం కూడా ఉండాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం, మానవతా విలువలు మరింత పెంపొందుతాయని ఎస్సై మేడా ప్రసాద్ అన్నారు. అన్నం పెట్టిన చేయి ఎప్పుడూ గొప్పదేనని, ఆకలి తీర్చే మనసు ఎప్పుడూ పవిత్రమైనదని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ అన్నదానం వంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వస్తున్న జి.సి.ఏ. యూత్ సభ్యులను ఆయన అభినందించారు.

**భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ**

గణేష్ మండపం వద్ద ఉదయం ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అన్నదాన కార్యక్రమానికి వచ్చిన భక్తులు, గ్రామస్తులకు నిర్వాహకులు సాదరంగా అన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీ వర్కర్ పై దాడికి నిరసన




దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 21)

కొమరం భీమ్ జిల్లా బీజాపూర్ మండలం సర్వేపల్లి గ్రామపంచాయతీకి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ సత్తయ్యపై సర్పంచ్ శ్రీధర్ ఆయన ఇద్దరు కుమారులు దాడి చేయడాన్ని నిరసిస్తూ దుమ్ముగూడెం మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారుఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి పద్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారుల ఆదేశాల మేరకు నిరంతరం విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో పరిశుభ్రత పచ్చదనం పారిశుద్ధం తదితర కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు అలాంటి కార్మికులపై సర్పంచ్ ఆయన కుమారులు దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారుగ్రామపంచాయతీ కార్మికులపై దాడులకు పాల్పడే వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం హామీ ఇచ్చిన 18,000 వేతనం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కొమరం చంటి గ్రామపంచాయతీ కార్మికులు రామకృష్ణ భవాని వెంకటేష్ సునీత జానకి నాగేష్ శ్రీకాంత్ రాంబాబు కాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు




# క్యాన్సర్ మహమ్మారీని పరద్రోలెందుకే హెచ్ పి వి వ్యాక్సిన్

**యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ దేవిశ్రీ**

**న్యూఈరా ఉన్నత పాఠశాలలో**

**బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్**

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 21(ప్రభాత వార్త )



క్యాన్సర్ మహమ్మారిని పూర్తిగా పరద్రోలెందుకే ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు యూ పి హెచ్ సి వైద్యాధికారి ఐ దేవిశ్రీ పేర్కొన్నారు. సమూలంగా నిర్మూలించేందుకే హెచ్పీవీ వ్యాక్సిన్ బాలికలకు ఉచితంగా ఇస్తున్నట్టు చెప్పారు. సోమవారం న్యూఈరా ఉన్నత పాఠశాలలో 14ఏళ్ళు నిండిన 22మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు. బాలికల్లో భవిష్యత్తులో గర్భశాయ క్యాన్సర్ రాకుండా నిరోధించిందానికే ఈ వ్యాక్సిన్ ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర ఐ ఏ ఎస్ ఆదేశాలమేరకు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డి.రామారావు పర్యవేక్షణలో ఈ కారక్రమం అమలు జరుగుతుందన్నారు. అధికారికంగా ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నప్పటికీ దీనిపై కొంత మంది అపోహలు, అనుమానాలు వ్యక్తంచేస్తున్నారని పేర్కొంటూ దానిని తీవ్రంగా ఖండించారు. దీనివల్ల ఎలాంటి చెడుప్రభావాలు ఉండవని, అర్హులైన ప్రతీ బాలికలకు వ్యాక్సిన్ వేస్తున్నామని ఇందుకోసం తాము అన్ని పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనికిపాఠశాలల యాజమాన్యాలు, తల్లి, దండ్రులు బాధ్యత తీసుకోవాలని ప్రతీఒక్కరూ సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషిచేయాలని కోరారు. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ దేవిశ్రీ, హెచ్ ఈ ఓ రమణ, విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, రాబిస్, పాముకాటు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై పిల్లల కుటుంబసభ్యులకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమంపైన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవిశ్రీ తోపాటు సూపర్ వైజర్లు హెచ్ రమణ, జడ్ ఎస్ జయపాల్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ఏ ఎన్ ఎం లు వి శారద, బి సంధ్య, ఎస్ కె రహీంబి, ఆశకార్యకర్తలు రమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



వరకట్న వేధింపుల కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ ఖమ్మం 2వ అదనపు రినీదిలీ కోర్టు గౌరవ న్యాయమూర్తి వై. బిందుప్రియ తీర్పు చెప్పారు.ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నం.239/2020, దిది వ్ని.2533/2020, ।శిది సెక్షన్ 498తి, వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేసిన ఈ కేసులో మదినేని బోసుబాబు, (40 సం) పాత కాచారం గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా నివాసి, నిందితుడు1గా ఉన్నారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధించింది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా అప్పటి ఎస్సై ఎం.డి. మోలానా, బ్రీఫింగ్ అధికారి ప్రస్తుత ముదిగొండ పోలీస్ స్టేషన్ సిఐ మురళి వ్యవహరించారు.కేసు దర్యాప్తు, కోర్టు విచారణ ప్రక్రియలో గాయత్రి, సిహెచ్. శ్రవణ్, ప్రాసెస్ సిబ్బంది లైజన్ అధికారులు కె. శ్రీకాంత్, ఎస్ఐ, డి. నాగేశ్వరరావు,హోంగార్డ్ ఎం. కాంతారావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## మానవత్వం చాటుకుబ్నాలు చారిటబుల్ ట్రస్ట్ ప్రజా అవసరాల కోసం నీటి సౌకర్యం ఏర్పాటు

ఖమ్మం సెప్టెంబర్ 21, ప్రభాత వార్త:

ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో గత రెండు నెలలుగా నీళ్ల మోటార్ రిపేర్ లో ఉన్నది.దింతో వైకుంఠ దామంకు అంత్యక్రియలు నిమిత్తం వచ్చే ప్రజానీకానికి నీటి సౌకర్యం అందుటులో లేకపోవడంతో,పక్కనే ఉన్న మున్నేరు లోకి దిగి మురికి నీరు ను వాడుతున్నారు.అంత్యయక్రియలకు వచ్చే ప్రజానీకం కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకునేందుకు బంధుగణం స్నానం చేసేందుకు ట్యాంక్ లో నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారు. మోటర్ మరమ్మతు సమస్యను ఎన్నిసార్లు సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోయింది.దింతో బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు స్పందించి తన సొంత ఖర్చులు వెచ్చించి వైకుంఠ దామంలో ఉన్న మోటార్ కు ట్రస్ట్ సభ్యుల సహకారంతో మరమ్మతు చేయించి నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.వైకుంఠ దామంలో సోమవారం నుంచి యథావిధిగా నీటి సౌకర్యం అందుబాటులోకి తెచ్చారు.మోటారు మర్మతుకు కృషి చేసిన వారిలో స్థానిక పార్టీల లీడర్లు కొప్పుల నరసింహారావు,క్యాబ శ్రీను,రఘు,గజ్జల వెంకన్న,పత్తిపాక శ్రీను, కొప్పెర ఉపేందర్,గుండెపోగు చిరంజీవి,ట్రస్ట్ సభ్యులు చెరుకుపల్లి ప్రవలిక, పి.వేణు,కె.సైదులు,గురవయ్య,కె.కాశయ్య,గట్టికొండ చుకయ్య తదితరులు ఉన్నారు.

## ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం చెరువు వద్దకు విగ్రహాలు చేరుకునేందుకు మార్గాలు



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త. రూరల్ మండలం నుంచి, రాపర్తి నగర్,బీసీ కాలనీ, కూరగాయల మార్కెట్, ఆర్ఆర్ స్కూల్ ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, సాయిబాబా ఆర్చ్, ఆర్టిఏ ఆఫీస్ ఏరియా, బ్యాంక్ కాలనీ, వికలాంగుల కాలనీ, బల్లేపల్లి,ఖానాపురం టేకులపల్లి,న్యూ విజన్ కాలేజ్ పైపు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు బైపాస్ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకొని, అక్కడి నుండి ఇల్లందు ఎక్స్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ జడ్పీ సెంటర్,చెరువు బజార్ బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, ముస్తాఫ్ నగర్ సంబానినగర్, రాఘవ మెడికల్స్, శ్రీరామ్ హిల్స్, ధంసలాపురం చెరువుకి వెళ్లేదారి గుండా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. పంపింగ్ వెల్ రోడ్, గాంధీనగర్, మోతీనగర్, పిఎస్ఆర్ రోడ్, గాంధీచౌక్ సారధినగర్, బొక్కలగడ్డ నుండి వచ్చే వాహనాలు నయాబజార్ నుండి జూబ్లీ క్లబ్ మయూరి సెంటర్, మామిళ్లగూడెం, బురాన్ పురం, బస్ డిపో ఏరియా, కమాన్ బజార్, కస్బా బజార్ నుండి వచ్చే వాహనాలు కిన్నెరసెంటర్, జడ్పీ సెంటర్, చెరువు బజార్ , చర్చి కాంపౌండ్ మీదుగా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. శ్రీ శ్రీ సర్కిల్, శ్రీ నగర్ కాలనీ, రోటరీ నగర్, ఇందిరానగర్, పాత మమతా మెడికల్ కాలేజీ, మమత ఎక్స్ రోడ్, కవి రాజు నగర్, పాత కలెక్టరేట్ బ్యాక్ గల విగ్రహాలు గట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలని,వీడియోస్ కాలనీ నుండి వచ్చే వాహనాలు ఇల్లందు ఎక్స్ రోడ్డు నుండి జడ్పీ కి చేరుకొని చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. వెంకటగిరి ఎక్స్ రోడ్, శ్రీనివాస నగర్, గ్రేయిన్ మార్కెట్ ఏరియా, ప్రకాష్ నగర్, గుట్టల బజార్, జహీర్ పుర తండా, అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా విగ్రహాలు మొత్తం మెయిన్ రోడ్డు ద్వారా చర్చి కాంపౌండ్ కి చేరుకొని అక్కడి నుండి నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. గొల్లగూడెం మధురానగర్ రాఘవయ్య నగర్ మమతా కాలేజ్, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అల్లిపురం, కొత్తగూడెం, అల్లిపురం ఎక్స్ రోడ్డు నుండి వచ్చే విగ్రహాలు టాటా మోటార్స్ ద్వారా చెరువు బజార్, చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, మిషన్ హాస్పిటల్ ఏరియా, ముస్తఫా నగర్, సంబాని నగర్, పరికముక్కల కాలనీ, శ్రీరామ్ నగర్, శ్రీరామ్ హిల్స్ నుండి వచ్చే విగ్రహాలు మెయిన్ రోడ్డు ఎక్కి నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.తిరుగు ప్రయాణం నిమజ్జనం అనంతరం ప్రజలు, వాహనాలు నిమజ్జనం పాయింట్ నుండి జయశంకర్ విగ్రహం వరకు చేరుకొని ప్రకాష్ నగర్, శ్రీనివాస్ నగర్, జహీర్ పుర తండా, అయ్యప్ప టెంపుల్, వెంకటగిరి ఎక్స్ రోడ్ వైపు వెళ్లేవారు ధంసలాపురం బ్రిడ్జిని దాటి బ్రిడ్జి కింది నుండి ధంసలాపురం ఊర్లో నుండి ఎస్వీఎం స్కూల్ మీదుగా శ్రీనివాస నగర్, అయ్యప్ప టెంపుల్, ప్రకాష్ నగర్ వైపు వెళ్లి మెయిన్ రోడ్డు ద్వారా వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు. ముస్తఫా నగర్, మమతా రోడ్, ఇల్లందు ఎక్స్ రోడ్, ఎన్టీఆర్, బల్లేపల్లి మామిళ్లగూడెం, న్యూ బస్టాండ్ రాపర్తి నగర్, రూరల్ పైపు వెళ్లేవారు జయశంకర్ విగ్రహం దగ్గర నుండి శ్రీరామ్ హిల్స్, రాఘవ మెడికల్స్ దగ్గర రోడ్ క్రాస్ చేసి పరికముక్కల కాలనీ ద్వారా అల్లిపురం ఎక్స్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుండి టాటామోటార్స్, లకారం, మమత ఎక్స్ రోడ్డుకు చేరుకొని ఇందిరానగర్, శ్రీశ్రీ ద్వారా బైపాస్ కు చేరుకొని వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు. వినాయక నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే దారులను కేవలం వన్ వే ట్రాఫిక్ మాత్రమే అనుమతిస్తామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర టీచర్ సెల్ కార్యవర్గ సభ్యుడిగా : డాక్టర్ నెల్లూరీ బెనర్జీ నియామకం

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 21



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర టీచర్ సెల్ కార్యవర్గ సభ్యుడిగా ఖమ్మం జిల్లాకు చెందిన విద్యావేత్త, రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయుడు, డాక్టర్ నెల్లూరీ బెనర్జీ ని రాష్ట్ర టీచర్ సెల్ కన్వీనర్ కొంజర్ల శ్రీనివాస్ నియమించారు. ఈ నియామకం పట్ల బెనర్జీ మాట్లాడుతూరాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలియజేశారు.డాక్టర్ బెనర్జీ మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై చిన్నతనం నుండే ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, యువమోర్చాలో పనిచేసిన అనుభవం ఉన్నందున అధిష్టానం డాక్టర్ బెనర్జీని నియమించారు. తనపై నమ్మకం ఉంచి కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ నియామకం పట్ల భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

## కబడ్డీ పత్తి పంట పై క్షేత్ర ప్రదర్శన

ఖమ్మం వ్యవసాయం సెప్టెంబర్ 21.

సోమవారం నాడు ఖమ్మం రూరల్ మండలం సీతారామపురం గ్రామంలో ముక్క బ్రహ్మం రైతు పొలంలో తులసి సీడ్స్ వారి ఆధ్వర్యంలో కబడ్డీ అనే పత్తి పంట పై ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు 3 మండలాల్లో సుమారు 18 గ్రామాల నుండి 400 మంది పత్తి రైతులు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు వచ్చి పత్తి ప్రదర్శన తిలకించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి కంపెనీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ మాట్లాడుతూ కబడ్డీ అనే విత్తనం తక్కువ రోజుల పంట అని అలాగే రెండో పంట మొక్కజొన్న వేసుకునేందుకు అనుకూలమని, రైతులకి తక్కువ రోజులలో పత్తి పంట దిగుబడి వస్తుందని తద్వారా రైతులకు ఒకే సంవత్సరం రెండు పంటలు వేయటం వలన రైతులు ఆర్థికంగా దృఢంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ దాసరి పద్మా వీరభద్రం మాట్లాడుతూ ఈ కబడ్డీ పత్తి రైతులకు అన్ని కాలాలకు, అన్ని నేలల కు తులసి సీడ్స్ వారి కబడ్డీ పత్తి విత్తనం అనుకూలంగా ఉంటుందని, అలాగే ప్రతి మొక్కకు సుమారు 100 నుంచి, 130 కాయలు కాయడం వలన పత్తి దిగుబడి బాగా వస్తుందని తెలియజేశారు. ఈ వర్షాభావ పరిస్థితులను కూడా తట్టుకొని పత్తి చేను బాగా పెరిగిందని, కాపు బాగా ఉందని దోమ, పెను బంక, రోగాలు చాలా తక్కువగా వచ్చాయని ఇది రైతులందరికీ మంచి పత్తి విత్తనమని అభిప్రాయపడ్డారు. రైతులందరూ రబి కాలంలో వర్షాభావ పరిస్థితుల వలన ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రివిజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్,లింగరాజు, వీరన్న, నరేష్, సుమన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






# పండుగలు సామరస్యానికి ప్రతీకలు

**ఐక్యతతోనే సమాజ పురోగతి సాధ్యం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు**

**కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

పండుగలు సమాజంలో సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకలుగా నిలుస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం, రామాటాకీస్ ఏరియా, పాతకొత్తగూడెం, బూడిదగడ్డ తదితర ప్రాంతాలలో వివిధ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్



మేయర్ మూడ్ గణేశ్ తో కలిసి ఆయన సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కులమతాల అంతరాలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు పరోపకార గుణాన్ని, పేదలకు సాయపడే తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, బాధ్యతా యుతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, బండి నర్సింహా, విసంశెట్టి విశ్వేశ్వరరావు, సునీత, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, సాంబిరెడ్డి, మల్లేష్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సేవలకు రాష్ట్ర పురస్కారాలు

**సెప్టెంబర్ 26లోగా దరఖాస్తుల సమర్పణ**

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సాధికారత కోసం విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు వయోవృద్ధుల సాధికారత రాష్ట్ర పురస్కారాలు-2026 అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజన్లు, వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ, సంరక్షణ, శారీరక-మానసిక-సామాజిక శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే వయోవృద్ధుల కోసం వినూత్న, ఆదర్శప్రాయ సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, వయోవృద్ధుల సంఘాలు తదితర సంస్థలు కూడా అర్హులు. సామాజిక సేవ, విద్య, వైద్యం, కళలు-సాహిత్యం, క్రీడలు, వ్యవసాయం, సైన్స్-టెక్నాలజీ, ప్రజాసేవ, పర్యావరణం, సమాజ సంక్షేమం తదితర రంగాల్లో విశేష కృషి చేసిన వారిని పురస్కారాలకు పరిగణిస్తారు. దరఖాస్తు ఫారం, మార్గదర్శకాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలి. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి సెప్టెంబర్ 26, 2026 సాయంత్రం 5 గంటల్లోపు హైదరాబాద్ మలక్‌పేట్‌లోని దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో ఉన్న సంబంధిత శాఖ సంచాలకుల కార్యాలయానికి హార్డ్‌కాపీగా సమర్పించాలి. మరిన్ని వివరాలకు 6301981960, 8331006010 నంబర్లలో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

## కాళికామాత ఆలయం వద్ద సేవా స్ఫూర్తి

## వినాయక ఉత్సవాల్లో మహా అన్నదానం

**భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన**

**సీఐ కరుణాకర్, కార్పొరేటర్ శ్రీలక్ష్మి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేళ.. అన్నదానంతో సేవా స్ఫూర్తిని చాటుతున్నారు రైటర్ బస్తి గొల్లగూడెం బ్రదర్స్ యూత్ సభ్యులు. 28వ డివిజన్‌లోని కాళికామాత ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వన్‌టౌన్ సీఐ కరుణాకర్, కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి కలిసి అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు భక్తిని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. కాగా, పక్కనే ఉన్న కాళికామాత ఆలయంలో ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవ చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఆహ్వాన అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, జిల్లా కార్యదర్శి పెద్దబాబు, కూరపాటి రాజేష్, రాజశేఖర్, పూనెం శ్రీనివాస్, గురువులు, నాగయ్య, మల్లికార్జున్, నిర్వాహకులు గాదె ఆనంద్, సాయి, నవీన్, మహమూద్ పాల్గొన్నారు.



## 25న ప్రకాశం స్టేడియంలో గణేష్ నిమజ్జన పూజ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



గణపతి మండపాలు ఏర్పాటు చేసిన వారికి మంగళవారం ఉచితంగా హోమ చూర్ణం మరియు ఆవు నెయ్యి పంపిణీ చేయడం జరుగుతుందని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. సోమవారం వివేకానంద హైస్కూల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు 22వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కల్లా వివేకానంద హైస్కూల్ కు చేరుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేసే హోమ చూర్ణం మరియు ఆవు నెయ్యి పంపిణీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 25వ తేదీన నిమజ్జన కార్యక్రమం స్థానిక ప్రకాశం స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు పూజాకార్యక్రమం అనంతరం ప్రకాశం స్టేడియం నుండి శోభాయాత్ర ప్రారంభమై సూపర్ బజార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన స్టేజ్ వద్ద గణనాధులకు స్వాగత ఏర్పాట్లు చేయడం జరిగిందని,గణేష్ ఉత్సవాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు కొత్తగూడెంలో జరిగే శోభాయాత్రలో పాల్గొనుటకు మధ్యాహ్నం 3 గంటల కల్లా స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్ కు చేరుకొని నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పలివేల సాంబశివరావు,ఆంధ్రప్రభ లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి దారా రమేష్,మెరుగు చింతేశ్వర్,అవుటుపల్లి రాంబాబు,కుడిక్యాల సమ్మయ్య,ఆకుల యాకయ్య పాల్గొన్నారు

## గణేష్ మండపాల్లో అన్నదానం

**పాల్గొన్న కొత్వాల**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. పాత పాల్వంచలోని రజక బజార్, తూర్పు బజార్‌లో సనాతన యూత్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానంలో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. అలాగే సంజయ్‌నగర్, జెన్‌కో కాలనీ, గట్టాయిగూడెం, వరలక్ష్మి ఫంక్షన్ హాల్, కేటీపీఎస్ 'ఏ' కాలనీ తదితర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో కొత్వాల సత్యనారాయణ, పైడిపల్లి జయలక్ష్మి, చెరుకు భాగ్యలక్ష్మి, ధర్మసోత్ నరేష్, గుణచరిత్, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, షేక్ షఫీ, వీరకుమార్, నూకల అశోక్, సునీల్, సుధాకర్, గుర్రం వెంకటరత్నం, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాల పరిరక్షణకు ఐక్య పోరాటం

**జీఓ నంబర్ 3ను పునరుద్ధరించాలి: మిడియం బాబూరావు**

ములకలపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :



ఆదివాసీ చట్టాలు, హక్కుల పరిరక్షణకు ఆదివాసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మిడియం బాబూరావు పిలుపునిచ్చారు. సోమవారం రాయల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సంఘం జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 3ను వెంటనే పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పోడు సాగుదారులపై అటవీశాఖ దాడులు నిలిపివేసి మిగిలిన పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఆదివాసీ యువతి ఊకె శిరీష కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని, శిరీష కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళలపై అఘాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సోయం జోగారావు, గౌరి నాగేశ్వరరావు, మడివి రమేష్, సోడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులు విడుదల చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 21 - ప్రభాతవార్త:

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.150 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్య అందించే ఈ పథకానికి గత రెండేళ్లుగా నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, గత మేలో రూ.50 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన నిధులు విడుదలయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా కాలేజీ హాస్టళ్లలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్లను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి, వారికి పోస్టులు మంజూరు చేసి కనీస వేతనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ రాజ్యంలో కౌరవ పాలన, బిఆర్ఎస్ హయాంలో స్వర్ణయుగం
### మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కమల్ రాజు

బోనకల్, ప్రభాతవార్త:

మండల బీఆర్ఎస్ నూతన మండల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంతో బోనకల్ పట్టణం గులాబీమయమైంది. బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రావినూతల నుండి బోనకల్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీతో పురవీధులు హోరెత్తాయి.. గులాబీ జెండాలు రెపరెపలాడుతుండగా, పార్టీ నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లింగాల కమల్ రాజు మాట్లాడుతూ బోనకల్‌లో ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కేవలం పార్టీ కార్యకలాపాలకు పరిమితమైన కార్యాలయం కాదని, ప్రజల కోసం పనిచేసే"జనతా గ్యారేజ్", ప్రజా సమస్యలపై పోరాడే పోరాట కేంద్రంగా ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు.ప్రజలు తమ సమస్యలతో ఎప్పుడైనా పార్టీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.





గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై అవసరమైన పోరాటాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలను నయవంచన చేశారని,ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు అని కమిషన్లతో కాలం గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు.ప్రజల సమస్యలు, రైతులు, యువత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం మరింత స్పష్టతతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే,తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారు అని కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని కమల్ రాజు అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని, ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బోనకల్ నూతన పార్టీ కార్యాలయం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంతో పార్టీకి మరింత బలమైన అనుసంధానం ఏర్పడుతుందని కమల్ రాజు అన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతిసారీ బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడతాయని స్పష్టం చేశారుప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉంటాం.. ప్రజలకు అండగా నిలుస్తాం.. అవసరమైతే ప్రజల కోసం రోడ్డెక్కి పోరాటం చేస్తాం" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## నిబద్ధతకు నిలువుటద్దం" కొండ" కుటుంబం...



బో నకల్, ప్రభాతవార్త:

కమ్యూనిస్టు పార్టీలో పుట్టి ఆనాటి నుండి పార్టీ నిబద్ధతకు నిలువుటద్దంగా కొండ కుటుంబం ఆదర్శనీయమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పేర్కొన్నారు మండల పరిధిలోని రామాపురం మాజీ సర్పంచ్ కొండ నాగేశ్వరరావు తల్లి కొండ లచ్చమ్మ దశదిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరైనారు నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలో కార్మికులు, కర్షకులు పక్షాన నిలబడి బూర్జవ పార్టీలకు వ్యతిరేకంగా నడుం బిగించిన కొండ కుటుంబం సేవలు అభినందనీయమన్నారు నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు పొన్నము వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు అపార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ బంధం శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి రమేష్ నాయకులు కొమ్మనేని నాగేశ్వరరావు యడ్లపల్లి రామారావు గార్లపాటి శరభయ్య మేకల నారాయణ మామిళ్ళ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఆయుర్వేద వైద్యం అమ్మ ప్రేమ వంటిది

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత..

మధిర సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రాచీన భారతీయ వైద్య విధానం ఆయుర్వేద తిరిగి పూర్వవైభవాన్ని చాటుతున్న సంతరించుకుంటున్నదని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు.మధిర ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడులో ఆయుర్వేద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ నెల 23న ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం జరగనున్న నేపథ్యంలో ఈ వేడుకలను చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఆయుర్వేదం ఎలాంటి కోత,




కుట్టు లేకుండానే మానవ శరీరంలోని రుగ్మతలను తొలగించి పరిపూర్ణ దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుందని కొనియాడారు. నేడు ప్రపంచ దేశాల నడుమ భారతదేశ కీర్తిప్రతిష్టలు నలుదిశలా వ్యాప్తి చెందడానికి, నాటి నుంచి మనం ఆచరిస్తూ వస్తున్న ఆయుర్వేద సూత్రాలు కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించి ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా వైద్యం అందించడంతో పాటు, విరిగిన ఎముకలను సైతం సహజ పద్ధతిలో అతికించడం మన ఆయుర్వేద వైద్య విధానానికి మాత్రమే సాధ్యమని ఆమె వివరించారు. నిజానికి, ఆయుర్వేదం అమ్మ ప్రేమ వంటిది, ఎలాంటి హాని తలపెట్టకుండా, ఒంటికి రోగాలొచ్చినప్పుడు అక్కున చేర్చుకుని నిదానంగా నయం చేస్తుంది. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆయుర్వేదం వైపు చూస్తున్నాయని, ఈ నెల 23న జరగనున్న ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈ ప్రాచీన వైద్య విధానం మరింత విస్తృతంగా ప్రపంచవ్యాప్తం కానుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.వెంకట్‌లాల్, డాక్టర్ పృథ్వి నాయక్, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్, కోట డేవిడ్, తాళ్లూరు రాధా కుమార్, కందుల రాంబాబు, ఎస్.డి.ఆన్సర్, గణేష్ బాబు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు సర్పంచ్ శంకుస్థాపన

మధిర సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సహకారంతో సోమవారం ఇల్లూరు గ్రామంలో రూ.4 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంపీ రేణుకా చౌదరిసహకారంతో గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగాఉంటామని తెలిపారు. సీసీ రోడ్లు, లైటింగ్ మరియు తాగునీటి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దళిత బంధు పెండింగ్ నిధులను విడుదల చేయాలి..

### దళిత బంధు ఐక్య కార్యాచరణ కమిటీ వినతి...ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి..

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 21

గత ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకం కు సంబంధించిన పెండింగ్ నిధులను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే విడుదల చేయాలని దళిత బంధు ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కమిటీ నాయకులు దారేల్లి రమేష్ మాట్లాడుతూ.. గతంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాగులవంచ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో దళిత బంధుకు సంబంధించిన బాండ్లను అందజేసి, మిగతా వారందరికీ కూడా పూర్తి స్థాయిలో పథకాన్ని వర్తింపజేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు ఇంతవరకు ఆచరణలోకి రాలేదన్నారు నాగులవంచ గ్రామంలోనూ, మండలంలోని ఇతర గ్రామాల్లోనూ ఇప్పటివరకు చాలామంది లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో నిధులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మధిర నియోజకవర్గం అనేది ఎస్సీ రిజ్వరుడు నియోజకవర్గం కానీ ఇక్కడ ఎస్సీలకు అన్యాయం జరుగుతుందనీ, ఎస్సీలకు వచ్చే ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు దళిత



బంధు పథకం ద్వారా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో లబ్ధి పొందని వారిని వెంటనే గుర్తించి, వారికి మిగిలిన నిధులను జమ చేయాలనీ .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్న ఇంతవరకు అమలు కాలేదన్నారు,ఆ హామీని వెంటనే అమలు చేయాలి. లేకుంటే భవిష్యత్ కార్యాచరణ చేపడతామని అన్నారు.

స్వేరో మదిర నియోజకవర్గం ఇన్చార్జి శ్యామ్, టిఆర్ఎస్ మండల నాయకులు దర్శి బాలకృష్ణ, అంబేద్కర్ స్వచ్ఛంద కమిటీ నాయకులు చెట్టి పోగు నాగరాజు, తిరుమలాపురం సర్పంచి చాపల మడుగు వీరబాబు, టిఆర్ఎస్ మండల నాయకులు ఐతం ఆదినారాయణ, నామవరం మాజీ సర్పంచ్ తిరుపతి కొండల్ రావు, మిర్యాల శ్రీనివాసరావు, నరపోగు నాగేంద్ర బాబు చింతకాని మండల దళిత బంధు , బాధితులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వార్త



# గోతుల రోడ్డుకు.. లక్షల ఖర్చు!





ఒంటిగుడిసె క్రాస్‌రోడ్ వద్ద పరిస్థితి రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాల నివారణకు గోతులను పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనం ఖర్చవుతున్నా ఫలితం

**మరమ్మతులపై మరమ్మతులు..**

**మారని రహదారి తీరు**

**ఆర్అండ్‌బీ ఇంజనీర్ల నిరక్ష్యానికి నిదర్శనం**

**ఒంటిగుడిసె క్రాస్‌రోడ్ వద్ద పొంచి ఉన్న ప్రమాదం**

**నిత్యం రద్దీ... అయినా అధికారుల దృష్టి శూన్యం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త :**

ప్రజల రాకపోకలకు కీలకమైన ఖమ్మం-కొత్తగూడెం ప్రధాన రహదారి దుస్థితికి చేరింది. మరమ్మతుల పేరుతో ప్రతి ఏటా లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. రహదారి పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. గోతులు పూడ్చడం.. కొద్దికాలానికే మళ్లీ గోతులు ఏర్పడటం పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాధనం ఖర్చవుతున్నా రహదారి మాత్రం బాగుపడకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మరమ్మతులపై మరమ్మతులు..**

ఖమ్మం-కొత్తగూడెం ప్రధాన రహదారిలో సాయిబాబా గుడి నుంచి వినోబానగర్ వైపు వెళ్లే మార్గంలో పలు చోట్ల రహదారి దెబ్బతింది. ముఖ్యంగా ఒంటిగుడిసె క్రాస్‌రోడ్ సమీపంలో గోతులు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గతంలో మరమ్మతులు చేపట్టినా.. కొద్దికాలానికే రహదారి మళ్లీ దెబ్బతినడం పనుల నాణ్యతపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

**గోతుల మధ్య ప్రయాణం.. ప్రాణాలతో చెలగాటం**

ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సులు, సరకు రవాణా వాహనాలు ఇదే మార్గాన్ని వినియోగిస్తుంటాయి. రహదారిపై ఏర్పడిన గోతులను తప్పించుకునే క్రమంలో వాహనాలు ఒక్కసారిగా పక్కకు మళ్లాల్సి వస్తోంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలతో ఢీకొనే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గోతులు సరిగా కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పే అవకాశం ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పలు వాహన ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేక ఉన్నాయి.

**లక్షలు ఖర్చవుతున్నా.. శాశ్వత పరిష్కారం ఏది..?**

రహదారి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పనులు చేపట్టడం జరుగుతున్నప్పటికీ సమస్య మాత్రం పదేపదే పునరావృతమవుతోంది. దీంతో అసలు మరమ్మతుల పనులు ఎంత నాణ్యతతో జరుగుతున్నాయి ? పనుల అనంతరం అధికారులు నాణ్యతను పరిశీలిస్తున్నారా ? కాంట్రాక్టర్ల పనితీరును పర్యవేక్షిస్తున్నారా ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాత్కాలికంగా గోతులు పూడ్చడం ద్వారా సమస్యకు పరిష్కారం లభించదని వాహనదారులు చెబుతున్నారు. రహదారి దెబ్బతినడానికి గల కారణాలను గుర్తించి, అవసరమైన చోట శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.

**ప్రమాదం జరిగాకే మేల్కొంటారా ?**

కనిపించని పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఆర్అండ్‌బీ ఇంజనీర్లపై ఉందని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# సర్ ప్రక్రియలో వేగం పెంచాలి

**పెండింగ్ దరఖాస్తులపై రోజువారీ పర్యవేక్షణ**

**అక్టోబర్ 25లోగా అన్ని పనులు పూర్తి**

**: సీఈఓ సుదర్శన్ రెడ్డి**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్-2026) ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో మరింత వేగం పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఫారం6, 7, 8 దరఖాస్తుల పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఐదు రోజులకు మించి బీఎల్‌ఓల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, అనామలీస్, మ్యాపింగ్ అంశాలపై నోటీసులు, విచారణ ప్రక్రియలను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్లకు నోటీసులను బీఎల్‌ఓలే అందజేయాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అక్టోబర్ 25ను తుది గడువుగా పెట్టుకుని ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఈఆర్‌ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెనక కుంట చెరువు" కథ కంచికేనా

**ఆంధ్ర రైతుల కబంధహస్తాల్లో చెరువు**

**చెరువు అభివృద్ధి పేరుతో ఇప్పటికే 50 లక్షలు ఖర్చు చేసిన ప్రభుత్వం**

**రికార్డుల్లో చెరువు లేదంటున్న రెవెన్యూ వారు**

**తెలుగుదేశం, బిఆర్ఎస్, ప్రభుత్వాలు 50 లక్షలు ఎందుకు ఖర్చు పెట్టారు అంటున్న రైతులు**

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

పూర్వం ఒక చెరువు దాదాపు 85 సంవత్సరాల క్రితం మూడు గ్రామాలకు చెందిన ప్రజలకు త్రాగునీరుతో పాటు, సాగునీరు ,కూడా అందిస్తూ వస్తున్న వెనుకకుంట అనే చెరువు ఇప్పుడు ఏకంగా రెవిన్యూ రికార్డు లోనే లేదు ఆ చెరువు అంటున్నారు రెవెన్యూ వారు. ఇన్ని సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చెరువు సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన గుమ్మల్ల అప్పయ్య అనే వ్యక్తి 1955 లో నైజాం నవాబు నుండి 150 ఎకరాలు కొనుగోలు చేశారు. ఈ భూమి కొనుగోలు చేయకముందు నుంచి32 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువును సత్యనారాయణపురం, కోనాయిగూడెం, పాకల గూడెం, గ్రామాల ప్రజల తాగునీరు సాగునీరు కు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేశారు. అదే కాకుండా చెరువుని మరింత అభివృద్ధి చేయాలని రాష్ట్రం విడిపోక ముందు తెలుగుదేశం ప్రభుత్వంలో పనికి ఆహార పథకం కింద 20 లక్షల రూపాయలు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పథకం కింద 30 లక్షలు, రెండు విడతలగా మొత్తం ఈ చెరువు కోసం 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసింది. మరి ప్రభుత్వం, నీటిపారుదల శాఖ గుర్తించింది ఆనాడు, అన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తే రెవెన్యూ శాఖ వారు విచిత్రమైనటువంటి సమాధానాలు చెప్పున్నారు. గతంలో ఇక్కడ చేసిన తాసిల్దార్ ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి వాసులకు అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్లు చెరువు 20 ఎకరాలు కి దొంగ పట్టాలి ఇచ్చేశాడు. ఇక ఈ చెరువు చరిత్ర తీరు రెవెన్యూ వారు ఈ విధంగా ఇస్తారాజ్యంగా దొంగ పట్టాలిచ్చుకుంటూ పోతూ రికార్డులో లేదని చెప్పటం ఈ ప్రాంత రైతుల్లో గందరగోళం ఏర్పడింది.

రెవిన్యూ మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చిన రైతులు.... సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామపంచాయతీలో సత్యనారాయణపురం అనే గ్రామంలో పూర్వం 133 సర్వే నెంబర్ లో 32 ఎకరాల విస్తీర్ణంలో వెనక కుంట అనే పేరుతో చెరువుని ఏర్పాటు చేశారు. ఈ గ్రామపంచాయతీలో పై మూడు గ్రామ ప్రజలకు ఉన్న ఒకే ఒక్క ఈ చెరువు ఆనాడు త్రాగునీరు కోసం, నేడు సాగినీరు కోసం ఉపయోగపడుతూ వస్తుంది. ప్రస్తుతం ఈ చెరువు విస్తీర్ణం కబ్జాలకు గురై కేవలం 10 ఎకరాలు విస్తీర్ణంలో మాత్రమే కనిపిస్తుంది. ఆయకట్టు రైతులు సైతం ఈ చెరువు కోసం గత కొంతకాలం నుంచి రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే వస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లసహకారంతో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి పై గ్రామాలకు చెందిన రైతులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు వెంటనే సర్వే చేసి చెరువు హద్దులు గుర్తించి రైతులకుస్వాధీనం చేయమని చెప్పడం జరిగింది. స్వయాన రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి వెళ్లిన ఈ సమస్యఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా రైతుల కోరిక నెరవేరుతుందేమోనని ఆశతో రైతులు తిరుమల శెట్టి సాయిబాబు, ఉప సర్పంచ్ సిన్నశెట్టి మాధవరావు తదితరులుఎదురు చూస్తున్నారు.



**సమగ్ర విచారణ జరపాలి : గుమ్మల అప్పారావు సత్యనారాయణపురం...**



పాత రికార్డుల ప్రకారం, లింకు డాక్యుమెంట్లు, ఎవరెవరి పేర్లతో పట్టాలిచ్చారు, చెరువు విస్తీర్ణం ఎంత, తదితరవాటిపై సమగ్ర విచారణ జరపాలని రైతు గుమ్మల అప్పారావు కోరుతున్నారు.

**దొంగ పట్టాలను రద్దుచేసి న్యాయం చేయాలి : మలిశెట్టి శ్రీనివాసరావు పాకలగూడెం....**



పూర్వం నుంచిపై మూడు గ్రామాలకు తాగునీరు సాగునీరు అందిస్తున్న ఈ చెరువును ఆక్రమణలకు గురైన వారిని దొంగ పట్టాలను రద్దుచేసి న్యాయం చేయాలని రైతు మలిశెట్టి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సీతారామకు వేగం..

# అక్టోబర్‌లో టన్నెల్ ప్రారంభం



**25 రోజుల్లో యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి**

**సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలే లక్ష్యం: మంత్రి తుమ్మల**

**కుమ్మరిపాడులో హై లెవల్ బ్రిడ్జి, బీటి రోడ్డు ప్రారంభం**

**ములకలపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలను అందించి రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అక్టోబర్‌లోగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద సీతారామ ప్రాజెక్టు టన్నెల్ పనులను మంత్రి తుమ్మల, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. టన్నెల్‌లో మిగిలిన పనులను 25 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కింది భాగంలోని ఖాళీలను కాంక్రీట్‌తో పటిష్టం చేయడంతో పాటు గ్రౌటింగ్, ప్యాకింగ్, లైనింగ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను దాదాపుగా పరిష్కరించామని, ఇటీవల రూ.48 కోట్లు విడుదల చేశామని మంత్రి తెలిపారు. అవసరమైన భూముల కోసం కలెక్టర్ ప్రతిపాదనలు పంపితే మరిన్ని నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**కమలాపురం నుంచి అన్నదైవానికి నీరు**

ములకలపల్లి మండలం కమలాపురంలోని సీతారామ ఎత్తిపోతల పథకం మూడో పంప్‌హౌస్‌ను మంత్రి పరిశీలించి మోటార్‌ను ఆన్ చేసి అన్నదైవం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేశారు. రైతులకు అవసరమైన సమయంలో నీరు అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంటలను కాపాడేందుకు గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి అన్నారు. ములకలపల్లి, దమ్మపేట, అశ్వరావుపేట ప్రాంతాల్లోని సాగు అవసరాలను తీర్చేందుకు సీతారామ జలాలను వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

**కుమ్మరిపాడులో హై లెవల్ బ్రిడ్జి, బీటి రోడ్డు ప్రారంభం**

కుమ్మరిపాడు గ్రామంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులతో రూ.4.63 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డును మంత్రి తుమ్మల ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని కాలాల్లో రవాణా సౌకర్యం కల్పించేందుకు మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనులపై జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు వారానికోసారి సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. పనుల్లో జాప్యానికి తావులేకుండా శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో సాగునీటి లభ్యత పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తుమ్మల అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సమస్యలపై కమిషన్ కొరడా!

**భూ వివాదాలు.. ఉద్యోగ సమస్యలు..**

**అట్రాసిటీ కేసులపై ఆరా**

**2014 నుంచి 1,115 అట్రాసిటీ కేసులు..**

**51 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఎస్పీ నివేదిక**

**బ్యాక్‌లాగ్ పోస్టులు, ఉద్యోగుల సమస్యలపై శాఖలవారీగా వివరాలు సేకరణ**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. సోమవారం కొత్తగూడెంలోని ఐడీఓసీలో ముగ్గురు కమిషన్ సభ్యులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ల్యాండ్, సర్వీస్ (ఆర్ఓఆర్), అట్రాసిటీస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఖ్య, ఖాళీలు, బ్యాక్‌లాగ్ పోస్టులు, రోస్టర్ అమలు, భూ సమస్యలు తదితర అంశాలపై శాఖలవారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలు, ఉద్యోగులపై వేధింపులు లేదా అన్యాయం జరిగితే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎఫ్ఐఆర్ నుంచి చార్జిషీ ట్, పరిహారం వరకు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

**1,115 అట్రాసిటీ కేసులు**

జిల్లా పోలీస్ శాఖ నివేదిక ప్రకారం 2014 నుంచి ఇప్పటివరకు 1,115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 51 కేసులు విచారణలో ఉండగా.. 20 కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజు కమిషన్‌కు వివరించారు. రెండు కేసులు హైకోర్టు స్టేలో, తొమ్మిది కేసులు లీగల్ ఒపీనియన్‌లో ఉన్నట్లు తెలిపారు.

**బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు**

సమీక్ష అనంతరం న్యాయం కోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ చైర్మన్, సభ్యులు దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖలకు పంపి, ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**'గిరి మార్ట్'కు అభినందన**

భద్రాచలంలో గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రాద్రి గిరి మార్ట్‌ను కమిషన్ చైర్మన్ అభినందించారు.

గిరిజనుల సంప్రదాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిం చడం, వారి జీవన విధానాన్ని ప్రతిబింబించే మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. సమీక్షలో ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, డీఆర్ఓ పద్మావతి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జాడేది..?

**జిల్లాలో పేట్రేగిపోతున్న మెడికల్ షాపుల దందా?**

**వైద్యులను శాసించే స్థాయికి మెడికల్ షాపుల వ్యవహారం?**

**చిన్నపాటి రోగానికే రూ.వేలల్లో మందుల భారం**

**నిబంధనలకు విరుద్ధంగా హెచ్, హెచ్1 మందుల విక్రయాలపై ఆరోపణలు**

**ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్న అటాచ్డ్ మెడికల్ షాపుల వ్యవహారం**

**అరకొర తనిఖీలు.. ముందస్తు సమాచారాలపై విమర్శలు**

**అధికారులపై ముడుపుల ఆరోపణలు.. ఉన్నతాధికారులు స్పందించాలి**

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాలను ఆసరాగా చేసుకుని కొన్ని ప్రాంతాల్లో మెడికల్ షాపుల దందా సాగుతోందన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లే రోగికి వైద్య పరీక్షలు, మందుల అవసరాల పేరుతో అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై నిఘా పెట్టాల్సిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, తనిఖీలు అరకొరగా జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**మందుల పేరుతో జేబులకు చిల్లు...**

చిన్నపాటి జ్వరం, జలుబు, నొప్పులు, సాధారణ ఇన్ఫెక్షన్ల వంటి సమస్యలకు కూడా అవసరానికి మించిన మందులు రాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు రోగులు ఒకసారి వైద్యుడిని సంప్రదిస్తే రూ.వందలతో మొదలై రూ.వేల వరకు మందుల బిల్లులు వస్తున్నాయని చెబుతున్నారు. అయితే ఏ మందు నిజంగా అవసరమో, ఏది అవసరం లేదో నిర్ణయించడం వైద్యపరమైన అంశం కావడంతో, దీనిపై సంబంధిత వైద్య రికార్డులు, ప్రిస్క్రిప్షన్లు, బిల్లుల ఆధారంగా అధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

**హెచ్.. హెచ్1 మందులపై నిఘా ఏది?**

హెచ్, హెచ్1 మందుల విషయంలో నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. డ్రగ్స్ నిబంధనల ప్రకారం వీటిని రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా రిటైల్‌గా విక్రయించకూడదు. హెచ్1 మందులకు ప్రత్యేక హెచ్చరికలు, విక్రయ రికార్డుల నిర్వహణ వంటి నిబంధనలు ఉన్నాయి.

అయితే కొన్ని మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ నిబంధనలు పాటిస్తున్నారా? లేక కౌంటర్‌పైనే మందులు ఇస్తున్నారా? అన్నదానిపై విస్తృత తనిఖీలు జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, నియంత్రిత లేదా ప్రిస్క్రిప్షన్ మందుల విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అంటున్నారు.




**ఆసుపత్రుల్లోనే మెడికల్ షాపుల నిర్వహణపై ప్రశ్నలు**

కొన్ని ఆసుపత్రులు, వైద్యశాలల ప్రాంగణాల్లోనే అనుబంధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుడు రాసిన మందులు బయట దొరుకుతాయా? లేక అదే ఆసుపత్రి ప్రాంగణంలోని షాపులోనే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందా? అనే అంశంపై అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

వైద్యుడు-మెడికల్ షాపు నిర్వాహకుడి మధ్య ఏదైనా ఆర్థిక ప్రయోజన సంబంధం ఉందా? రోగికి అవసరానికి మించిన మందులు సూచిస్తున్నారా? అనే ఆరోపణలు ఉంటే వాటిని ఆధారాలతో పరిశీలించాల్సిందే. కేవలం ఆరోపణల ఆధారంగా ఎవరికీ తప్పు ఆపాదించకుండా, ప్రిస్క్రిప్షన్లు, బిల్లులు, స్టాక్ రికార్డులు, కొనుగోలు వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**ఆకస్మిక తనిఖీలు ఎక్కి?**

మెడికల్ షాపుల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా తెలుసుకోవాలంటే ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం కీలకం. షాపు లైసెన్స్, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్, కొనుగోలు బిల్లులు, విక్రయ రికార్డులు, గడువు ముగిసిన మందులు, నిల్వ విధానం, హెచ్/హెచ్1 మందుల విక్రయ రిజిస్టర్లు తదితరాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది.

తనిఖీకి ముందే సమాచారం అందితే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్టాక్‌ను తొలగించే అవకాశం ఉంటుందని, అందువల్ల ఆకస్మిక తనిఖీలే సమర్థవంతమైన మార్గమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ముడుపుల ఆరోపణలపై విచారణ జరపాలి

కొన్ని మెడికల్ షాపుల నిర్వాహకులు అధికారులతో కుమ్మక్కై తనిఖీలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నిజంగా ఎవరైనా అధికారులు ముడుపులు స్వీకరించారా? తనిఖీల సమాచారం ముందుగానే బయటకు వెళ్తుందా? నిబంధనలు ఉల్లంఘించిన షాపులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? వంటి అంశాలపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపితేనే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

ఇటీవల కేంద్ర స్థాయిలో కూడా ప్రిస్క్రిప్షన్ మందుల విక్రయాల పర్యవేక్షణను మరింత కఠినతరం చేసే చర్యలపై దృష్టి ఉంది. 2026 సెప్టెంబర్ 8న సి డి ఎస్ సి ఓ గెజిట్ నోటిఫికేషన్లలో రిటైల్ సేల్ ప్రాంగణాల్లో సి సి టి వి నిఘాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని మెడికల్ షాపులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాటిని గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అటాచ్డ్ మెడికల్ షాపులు, హెచ్/హెచ్ 1 మందుల విక్రయాలు, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలు, అధిక ధరలకు మందుల విక్రయాలు, నకిలీ లేదా గడువు ముగిసిన మందుల నిల్వ, బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పేద ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఈ వ్యవహారంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేసి, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, సీజ్ చేసిన మందులు, నమోదు చేసిన కేసులు, తీసుకున్న చర్యలపై అధికారులు వివరాలు వెల్లడించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం ఏర్పాటు చేయాలి

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :




మండల కేంద్రమైన కామేపల్లిలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి అవసరమైన స్థలం ను ఏర్పాటు చేయాలని గిరిజన లంబాడీల నాయకుడు బాదావత్ శ్రీను కోరారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గిరిజన లంబాడీలతో కలిసి శ్రీను ఈ మేరకు లిఖితపూ ర్వకంగా ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు లకు విన్నవించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ మండలం లో 24 పంచాయతీలో గిరిజన లంబాడీలు అధికంగా ఉన్నా సేవాలాల్ మహారాజ్ గుడి లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల హెడ్ క్వార్టర్ లో సేవాలాల్ మహారాజ్ గుడి కోసం స్థలం ఏర్పాటుచేసి ఆలయం ను నిర్మించాలని కోరారు. మాజీ సర్పంచులు జరపల రామ్ సింగ్, అజ్మీర రాందాస్ మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ మేరమ్మ దండియాడిలా ఆలయంను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర కృష్ణ, కిట్టు, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యమే ఆరోగ్యాయుష్షు..



కొణిజర్ల సెప్టెంబర్ 21ప్రభాత వార్త :

ఆయుర్వేద వైద్యమే మానవాళికి మెరుగైన ఆరోగ్య ఆయుష్షు అని అందుకు స్వర్ణ బిందు చుక్కలు వ్యాధుల బారి నుంచి కాపాడుతాయి స్థానిక ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు 11వ ఆయుర్వేద దినోత్స వాలు సోమవారం ప్రారంభమ య్యాయి. నేటి నుంచి మూడు రోజులు పాటు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించ నున్నారు. క్యాంప్ నందు మొదటి రోజు స్వర్ణ బిందు ప్రాసన క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ 010 ఏళ్ళ వయస్సు పిల్లలందరికీ చుక్కల వేయడం వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి జ్ఞాపకశక్తి పెరగటంతో పాటు జెన్యు పరమైన అనేక వ్యాధులను దూరం చేస్తుందన్నారు. అవకాశాన్ని ప్రజలందరూ తప్పనిసరిగా ఉపయోగించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 84 మంది చిన్నారులకు స్వర్ణ బిందు ప్రాసన చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల గ్రామ సర్పంచ్ గూడె పుష్పావతి ఉప సర్పంచ్ కొనగంచి మోష సీహెచ్ఓ దుర్గా మల్లేశ్వరి ఫార్మసిస్టు కల్పన యోగ ఇన్ స్ట్రక్టర్ నాగేశ్వరరావు సంధ్యారాణి స్టాఫ్ నర్స్ రజిని ఆశా వర్కర్లు అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి.



కొణిజర్ల సెపెంబర్ 21ప్రభాత వార్త:

రైతులు పండించిన పెసలు ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీపీఐ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి నాయకులు భాగం హేమంత రావు మార్క్ ఫెడ్ అధికారులతో ఫోన్ మాట్లాడారు. పెసలు కొనుగోలుకు హామీ ఇవ్వటం ఆందోళన విరమించారు. కార్యక్రమంలో దొండపాటి రమేష్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు పొట్ల శ్రీను గడల భాస్కరరావు యర్రా బాబు స్వర్ణ రమేష్ గొద్దుగొర్ల శీను తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తోటపల్లి సీతారాములు రైతులు రాంపూడి సురేష్ నరసింహారావు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలి

మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబరు 21:



మణుగూరు మున్సి పాలిటీని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలని లేదా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్కు కొమ్ము హుస్సేన్ మాదిగ సోమవారం వినతిపత్రం సమర్పించారు. 2005లో 1/70 చట్టం పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారని, కానీ నేటికీ ఒక్కసారి కూడా ఎన్నికలు జరగలేదని, కోర్టు వివాదాల వల్ల అటు పంచాయతీ, ఇటు మున్సిపాలిటీ ఎన్నికలు జరగక పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందని, అధికార్లు కేవలం పన్నులు వసూలు చేయడంపైనే దృష్టి పెట్టారని, ఉపాధి హామీ పథకం అమలు కాకపోవడంతో నిరుపేదలు, గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాగే ఇళ్ల ధృవీకరణలు లేక కోర్టులలో ష్యూరిటీ ఇవ్వడానికి, ఆస్తి మార్పిడులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కమిషన్ స్పందించి ఏజెన్సీ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

# సింగరేణిలో యంత్రాలు, మ్యాన్‌పవర్ సమకూర్చాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:



సింగరేణి సంస్థలో అవసరమైన నూతన యంత్రాలు, వాహనాలు, స్పేర్ పార్ట్స్, రక్షణ పరికరాలతో పాటు తగినంత మ్యాన్‌పవర్‌ను వెంటనే సమకూర్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) మణుగూరు ఏరియా బ్రాంచి నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు సోమవారం మణుగూరు ఏరియా పీకే ఓసీ 4, ఎంఎన్జీ ఓసీ , కేపీయూజీ మైన్ వద్ద ఉన్నతాధికారులకు మెమోరాండం సమర్పించారు. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. రాం నర్సయ్య మాట్లాడుతూ.. యంత్రాలు, విడిభాగాలు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, కార్మికుల కొరత వల్ల రక్షణతో కూడిన పని వాతావరణం దెబ్బతింటోందని, ఉత్పత్తి మరియు ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలం చెల్లిన యంత్రాలపై పని చేయాల్సి రావడం, సరైన మరమ్మతులు లేకపోవడంతో బ్రేక్‌డౌన్లు పెరిగి కార్మికుల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. వెంటనే సంస్థ స్పందించి కావాల్సిన వసతులు, మ్యాన్‌పవర్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ పుల్లారావు, పిట్ సెక్రటరీలు సాయి ప్రకాష్ చారి, ఈసం శ్రీనివాస్, అంతోని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రులు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

మణుగూరు మున్సిపాలిటీలో ని శివలింగాపురం, విఠల్ రావు నగర్‌లలో సోమవారం నిర్వహించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన శివలింగాపురంలోని శ్రీ వైకుంఠ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 11వ శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో, విఠల్ రావు నగర్‌లో శ్రీ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 19వ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి ని దర్శించుకుని ప్రత్యేక పూజల తర్వాత ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించి, అనంతరం వారితో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీల సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, జిల్లా ముఖ్య నాయకులు రాంరెడ్డి, బానోత్ లక్ష్మణ్, మండల నాయకులు పాతూరి వెంకన్న, కూచిపూడి బాబు, గణేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ రామ్ యూత్ సభ్యులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడు కురం నాగేశ్వరరావు భార్య రమణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో సోమవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా తోటి కాంట్రాక్ట్ కార్మికులు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ బాపనకుంటలోని నాగేశ్వరరావు స్వగృహంలో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఏ. మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కే. రవికుమార్, కే. గురుమూర్తి, జి. నాగేశ్వరరావు, ఎం. హౌసింగ్, ఎం. వెంకటేశ్వర్లు, ఎస్.కే. రజబ్ అలీ, ఐ. గోపి, కే. నాగరాజు, కే. సంపత్ కుమార్, ఎం. గురుప్రసాద్, వై. శంకర్, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి గణపతి హోమం పూజలు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని బంగ్లోస్ ప్రాంతంలో సోమవారం భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మి గణపతి హోమం పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సాగిన ఈ పూజాల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్ సుమతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికులు, ఉద్యోగుల కుటుంబాల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ శ్రీ రవీంద్రారెడ్డి ఎస్ వో టూ జీ ఎం డి.వి. రామారావు, పీకేఓసీ పీవో శ్రీనివాసాచారి, ఆర్. భాస్కరరావు, నాగ రమేష్, రమేష్, నాగేందర్, కృష్ణారావు, నరసింహారావు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

అశ్వాపురం, సెప్టెంబర్ 21:

అశ్వాపురం మండల రైతుల ఎన్నో ఏళ్ల సాగునీటి కల సాకారం కానుంది. సీతారామ ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ లెఫ్ట్ కెనాల్‌ను 23న ప్రారంభించనున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులుహాజరుకానున్నారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తుమ్మల చెరువుకు గోదావరి జలాలను తరలించి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించనున్నారు. ఈ పథకం పూర్తిస్థాయిలో అందు బాటులోకి వస్తే వేలాది ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలగనుంది. నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే సర్పంచులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# హిందీ పండితులకు ఘన సన్మానం

## శతాబ్ది ఉత్సవాలకు ఉపాధ్యాయులకు ఆహ్వానం

**ఇల్లందుఅర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

ఇల్లందు ఎంపీడీవో సభా భవనంలో గాయత్రీ పరివార్ యుగ నిర్మాణ్ మిషన్ ఆధ్వర్యంలో హిందీ పండితుల అభినందన సభను ఘనంగా నిర్వహించారు. జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శాంతికుంజ్ హరిద్వార్ దక్షిణ భారత ప్రతినిధులు నరేంద్ర ఠాకూర్, సందీప్, రిషబ్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేంద్ర ఠాకూర్ మాట్లాడుతూ సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసలవుతుండటం ఆవేదన కలిగిస్తోందన్నారు. యువతను చెడు మార్గాల నుంచి కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. పండిత్ శ్రీరామ్ శర్మ ఆచార్య సాధన శతాబ్ది, మాతా భగవతీ దేవి శర్మ జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ



స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమాలను వివరించారు. ఢిల్లీ, శాంతికుంజ్ హరిద్వార్, దేవ సంస్కృతి విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న శతాబ్ది ఉత్సవాలకు ఇల్లందు మండలంలోని హిందీ పండితులు, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ ఇల్లందులో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమానికి హాజరైన హిందీ పండితులకు యుగ నిర్మాణ సాహిత్యంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇల్లందు మండల విద్యాధికారి ఉమాశంకర్‌ను శాలువాతో



సత్కరించి, జ్ఞాపికతో పాటు యుగ నిర్మాణ సాహిత్యాన్ని అందజేశారు. హరిద్వార్‌లో జరిగే శతాబ్ది ఉత్సవాలకు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ జనరల్ ఇజం ప్రధానోపాధ్యాయుడు మహేష్ అగర్వాల్, హిందీ జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షుడు ఆకాష్ తల్వార్, గాయత్రీ పరివార్ ఖమ్మం జిల్లా సమన్వయకర్త బాలకృష్ణ చౌదరి, ఇల్లందు పట్టణ గాయత్రీ పరివార్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సేవా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో ఏసీఈ కంపెనీ ఎస్కార్ట్ ప్రారంభం

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 21,**

ప్రభాతవార్త:ఇల్లందు ఏరియా వర్క్‌షాప్‌లో ఏసీఈ కంపెనీకి చెందిన ఎస్కార్ట్ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్కార్ట్ వాహనానికి ప్రత్యేక పూజ నిర్వహించి, జీఎం వి.కృష్ణయ్య గారు కొబ్బరికాయ కొట్టారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఎస్కార్ట్‌ను ప్రారంభించారు. జీఎం గారు స్వయంగా ఎస్కార్ట్‌ను నడిపి పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం వి.కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఎస్కార్ట్ వాహనాన్ని అత్యంత జాగ్రత్తగా, అప్రమత్తంగా నడపాలని సూచించారు. వాహనం నడిపే



సమయంలో పరిసరాలను గమనిస్తూ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనం సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాహనాలను వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఏజీఎం ఇ యం లక్ష్మణమూర్తి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, , డీజీఎం, వర్క్‌షాప్ నాగరాజు నాయక్, ఏరియా స్టోర్ ఆఫీసర్ శ్రీ నాగేశ్వరరావు, పర్చేస్ అధికారి శ్రీ దిలీప్ కుమార్, ఈ ఈ దేవేందర్ నాయక్, ఫోర్‌మెన్లు, ఎలక్ట్రిషియన్లు, ఫిట్టర్స్, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అప్రెంటిస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల బకాయిలు చెల్లించాలి

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**

ఎల్ఎస్ఎన్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్, ఒక నెల వేతనం, బోనస్‌ను వెంటనే చెల్లించాలని కోరుతూ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు వినతిపత్రాలు అందజేశారు. స్థానిక కేటీసీ పిట్1లో ఓబీ, బొగ్గు వెలికితీత పనులను టెండర్ పద్ధతిలో ఎల్ఎస్ఎన్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తోందని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ పనుల్లో సుమారు 350 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. 2025 జూన్ నుంచి 2026 ఆగస్టు వరకు 15 నెలల ఈపీఎఫ్‌తో పాటు ఆగస్టు నెల వేతనం, బోనస్



చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా, కార్మికులకు న్యాయం జరిగే వరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అనంతరం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యను కలిసి పరిస్థితిని వివరించి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని పరిశీలించిన జీఎం, కార్మికులకు ఈపీఎఫ్, పెండింగ్ వేతనం, బోనస్ అందేలా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తానని హామీ



ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోరం సురేందర్, ఐఎన్‌టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముచ్చ సుధాకర్, యూనియన్ నాయకులు తాటి శ్రీధర్, అంబాల చంద్రమౌళి, బానోత్ సైదులు, హలావత్ రఘురాం, పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో మహా అన్నదానం

**వైరా టౌన్ సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

శ్రీ సాయి గజననా ఉత్సవ కమిటీ 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 13వ వార్డులో భారీ ఎత్తున అన్నదాన ం నిర్వహించారు. ముళ్ళపాటి సీతారాములు ముళ్ళపాటి విజయలక్ష్మి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా దాదాపు 3,000 మందికి స్వామివారి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉరుకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ఇంకా వారు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ, స్వామివారి నవరాత్రి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేయటం ఆనవాయితీ అని తెలిపారు.




## భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోండి



**ఇల్లందుఅర్బన్, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త:**

చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఇల్లందు పోలీసులు విద్యార్థులకు సూచించారు. ఇల్లందులోని మాంటిసోరి ప్రైమ్ సీబీఎస్ఈ పాఠశాలలో డ్రగ్స్ వినియోగం, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండే మార్గాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగం వైపు ప్రోత్సహిస్తే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని, చదువుపైనే దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై సారంగపాణి, పాఠశాల ప్రిన్సిపల్ నిషా జోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తార్ పాషా సంతాప సభను జయప్రదం చేయండి



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

:టైల్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముక్తార్ పాషా 6వ వర్ధంతి సందర్భంగా ఈనెల 24న బయ్యారం మండలంలోని విజయలక్ష్మి పెంకు ఫ్యాక్టరీలో నిర్వహించనున్న సంతాప సభను జయప్రదం చేయాలని టియుసిఐ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు మండలం నెహ్రూనగర్‌లోని ఉషా టైల్స్ వద్ద సంతాప సభ ప్రచారం కోసం ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బుగ్గ రవి అధ్యక్షతన టైల్స్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి మూతి రాంబాబు, కోశాధికారి సవ్వడి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ముక్తార్ పాషా కార్మికుల హక్కుల కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంతాప సభకు పెంకు, టైల్స్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టియుసిఐ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ రవి, రంగబాబు, రాధమ్మ, కవిత, పి. రాధమ్మ, బిక్షం, రవి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

**కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి లోని శిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గణేశునికి వివిధ పార్టీల నేతలు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున రావులచే వందలాదిమంది భక్తులకి మహా అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అజ్మీర రామదాస్, అజ్మీర అర్జున్ నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య శ్రీను నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, ఆలయ అర్చకులు మొండ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం, రవి నాయక్, రమేష్ నాయక్, బిక్షం, ప్రేమ్ సింగ్, భూక్య సీతారాములు, మహేందర్, వెంకట్, ఆళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ పైలట్ కోర్సుకు 10 మంది వ్యవసాయ విద్యార్థుల ఎంపిక

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

రాజేంద్ర నగర్‌లోని సిడాట్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల డ్రోన్ పైలట్ సర్టిఫికెట్ కోర్సులో పాల్గొనేందుకు కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థుల్లో భార్గవ్, వంశీ, రఘువీర్, రాహుల్, హరీష్, సిరి చందన, మేఘన, శ్రీలేఖ, నిఖిత, హుదా మీరాజ్‌ఉన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంటల పర్యవేక్షణ, పురుగుమందులు, పోషకాల సమర్థవంతమైన వినియోగం, పంట ఆరోగ్య పరిశీలన వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ విద్యార్థుల ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం వారి భవిష్యత్ ఉపాధి, వ్యవసాయ సేవలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డ్రోన్ సాంకేతికతలో నైపుణ్యాన్ని సాధించి, భవిష్యత్తులో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను విస్తృతంగా వినియోగించేందుకు కృషి చేయాలని కళాశాల అధ్యాపకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు డాక్టర్ జెమిమా, నీలిమ సమన్వయం చేస్తున్నారు.







## ప్రజావాణిలో నల్లకుంట గిరిజనుల వినతి

దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని నల్లకుంట గిరిజన గ్రామస్తులు 16 మంది నిరుపేద కుటుంబాల వారు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ సమీపంలో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 273/1లో సుమారు 30 ఎకరాలు పై గత కొన్నేళ్ళుగా పోరాడు తున్నామని, అట్టి ప్రభుత్వ భూమిని మా నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలంటూ గత 2019 సంవత్సరం నుండి అప్పటి తాసిల్దార్లకు, రెవెన్యూ డివిజనల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ల వారికి ఎన్నో దరఖాస్తులు చేసుకుంటూ వస్తున్నామంటూ వారు తెలిపారు. ఈ క్రమంలో 2019లో ఉన్నటువంటి కలెక్టర్ ఆ భూమి ప్రభుత్వ భూమిగా ఆనాడే గుర్తించిన ఆధారాల ప్రకారం ఇప్పుడు ఉన్నత రెవెన్యూ అధికారులు గుర్తించి నిరుపేద ఆదివాసి గిరిజనుల మైన 16 మంది కుటుంబాలకు కుటుంబానికి రెండు ఎకరాలు ఇప్పించాలని వేడుకుంటూ ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసం వెంకటేశ్వరరావు, సోయం ఉమామహేశ్వరరావు, సంఘం రాంబాబు, ఊకే కుమారి, కొరస లక్షి ్మ, ఊకే విజయ, కొరస బుల్లెమ్మ, కటారి లక్షి ్మ, కొరస భద్రమ్మ, కొరసా కనకమ్మ, ఊకె రాధా, ఒకే అయ్యప్ప, ఊకే కుమారి, కనితి రాములమ్మ, కొరసా మహాలక్షి ్మ, ఊకే నాగమణి, కొరసా నాగమణి, కురసం జయమ్మ, సోడెం సునీత తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ ఫ్యాక్టరీని తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

దమ్మపేట మండలంలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఫ్యాక్టరీలోని ఆయిల్ ప్రాసెసింగ్ విధానాన్ని, యంత్రాల పనితీరును, నూనె ఉత్పత్తి ప్రక్రియను, ఫ్రూట్ నిల్వలను మంత్రి సమగ్రంగా పరిశీలించారు. ఫ్యాక్టరీకి పామాయిల్ గెలలు తీసుకువచ్చిన రైతులతో మంత్రి నేరుగా మాట్లాడారు. గెలల సేకరణ, దిగుమతి సమయం, బకాయిల చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. పామాయిల్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు సత్వర సేవలు అందించాలని ఫ్యాక్టరీ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## 75 మంది గర్భిణులకు సామూహిక సీమంతం

### దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :



మహిళ జీవితంలో మాతృత్వం ఒక అపురూపమైన, మరపురాని మధురానుభూతి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషకాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనల మేరకు తగిన వ్యాయామం చేయాలని సూచించారు. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దమ్మపేటలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో 75 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు తదితరాలతో సాంప్రదాయబద్ధంగా సీమంత కార్యక్రమం నిర్వహించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వైద్యురాలు మోనిక మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ రామభద్రం, బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం మాట్లాడుతూ ప్రతి మహిళకు మాతృత్వం ఎంతో అపురూపమైన అనుభూతి అని, గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, వైద్యుల సలహాలను పాటిస్తూ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని గర్భిణీ స్త్రీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామూహిక సీమంత కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజంలోని పేద, అవసరమైన వర్గాలకు అండగా నిలుస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, చిన్న అరుణాచల శివాలయ వ్యవస్థాపకులు గురూజీ శివనాగరాజు స్వామి, అరుణానంద స్వామి, అయ్యప్ప దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్‌చార్జి గిద్దా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం గండుగులపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో 'ప్రతి రోజు ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి విచ్చేసిన ప్రజల నుండి ఆయన స్వయంగా అర్జీలు, దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే పరిష్కారమయ్యే అంశాలపై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ గ్రామాల్లోని సమస్యలను, వ్యక్తిగత అర్జీలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

## రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ సందర్శనకు వచ్చిన వారితో పేర్కొన్నారు. ములుగు జిల్లాకు చెందిన సుమారు 40 మంది దేసీ డీలర్‌లు వ్యవసాయ కళాశాలను సందర్శించి ఆయిల్‌పామ్ తోటలు, వివిధ మామిడి రకాలు, పూల పంటలు, ఉద్యానవన పంటలు తదితరాలను సందర్శించి వాటి సాగు విధానాలు, ఉత్పత్తి సాంకేతికతలు, యాజమాన్య పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా కళాశాలలోని క్లైంబర్ ఫ్రూట్ బ్లాక్ డీలర్లను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, ద్రాక్ష, ప్యాషన్ ఫ్రూట్, గాక్ ఫ్రూట్ పంటల సాగు విధానాలను వారు ఆసక్తిగా పరిశీలించారు. ఈ పంటలలో అనుసరిస్తున్న ఆధునిక పందిళ్ల విధానాలు, మొక్కల శిక్షణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణ పద్ధతులపై వారు వివరాలు తెలుసుకున్నారు. స్థానికంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కళాశాల శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. క్షేత్ర సందర్శన అనంతరం నిర్వహించిన సమావేశంలో కళాశాల అసోసియేట్ డీన్ హేమంత కుమార్ మాట్లాడుతూ రైతుల విజయానికి శాస్త్రీయ పరిజ్ఞానం, సరైన సమయంలో సరైన సలహా ఎంతో కీలకమని అన్నారు. రైతులు వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్లను సులభంగా సంప్రదించే అవకాశం ఉన్నందున, దేసి డీలర్లు తమకు అందుబాటులో ఉన్న శాస్త్రీయ సమాచారాన్ని రైతులకు సరైన రీతిలో అందించి, రైతులకు ప్రయోజనం చేకూర్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నీలిమ, శివ సమన్వయం చేశారు.






## నిషేధిత భూముల జాబితాలో 22 లో 3వేల ఎకరాలు

# రైతులకు అన్ని హక్కులు పునరుద్ధించాలి

కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



పేదల సాగు చేస్తున్న భూములను నిషేదిత జాబితా ఉండటంతో వారు తీవ్రమనోవేదనకు గురవుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం బృందం సోమవారం కారేపల్లి మండలంలో 22ఎ జాబితాలో సాగు భూములు ఉన్న రైతులతో సమావేశాలు నిర్వహించి నిషేధిత భూమిలో ఉన్న సాగు భూమి వివరాలను సేకరించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో వేలాది ఎకరాల సాగు భూములు పార్ట్ 2 లో ఉంచితే నేటి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో 22 ఏ జాబితాను మరింత పెంచి రైతులకు ఎలాంటి హక్కులు లేకుండా చేస్తుందని విమర్శించారు. రైతులు తమ సాగు భూమి కి కనీసం బ్యాంకు రుణాలు పొందలేని పరిస్థితి ఉందన్నారు. తమ వారసులకు భూమి బదిలీ చేయుటకు అవకాశం లేదని, భూమి యాజమాని చనిపోయిన తమ వారుసులకు భూమి హక్కులు బదిలీ చేయుటకు రెవిన్యూ అధికారులు 22 ఎ జాబితాను కారణం చూపుతున్నారని తెలిపారు. సింగరేణి మండలంలో 22ఏ జాబితాలో రేలకాయలపల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 107, మాణిక్యారం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 70 , కోమట్లగూడెం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 15 లలో సుమారు 2 వేల ఎకరాల తోపాటు ఇతర గ్రామ రెవిన్యూ పరిధిలో మరికొన్ని సర్వే నెంబర్ల కు చెందిన వేయ్యి ఎకరాలు నిషేధిత జాబితాలో ప్రభుత్వం ఉంచిందన్నారు. 22ఏ క్రింది సాగు భూములు ఉండటం వలన బ్యాంకులో తీసుకున్న రుణాలు రెన్యూవల్ కాక పోవటంతో పాటు అధికవడ్డీ తోపాటు పూర్తిగా చెల్లించాలని నోటీసులు పంపిస్తున్నారన్నారు. తక్షణమే 22 ఏ జాబితాలో ఉన్న సాగు భూములను తొలిగించి రైతులకు అని హక్కులు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ, కారేపల్లి మండల కార్యదర్శి వజ్జా రామారావు, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, మాజీ సర్పంచ్లు భూక్యా రమణ, బానోతు సక్రామ్, రైతులు పిప్పల కృష్ణ, గణితి సత్యనారాయణ, తారాచంద్, బుడిగ రాజయ్య, శోభన్, భద్రయ్య, నరసింహారావు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ నగర్ సమస్యలు పరిష్కరించాలి

వైరా టౌన్ సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజశేఖర్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) నాయకులు గుడిమెట్ల రజిత, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్ డిమాండ్ చేసారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజశేఖర్ నగర్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం వైరా మున్సిపాలిటీ కమిషనర్ ఎం.రామచంద్రరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రహరీ గోడలను కూల్చివేశారని, నేటికి డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదని, డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో పేరుకుపోయిన చెత్త, మురుగు సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. అలాగే పలు ప్రాంతాల్లో వాటర్ పైపుల లీకేజీల కారణంగా తాగునీరు వృథా అవుతున్నందున వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్థంభాలు, విద్యుత్ వైర్లకు చుట్టుకున్న తీగజాతి మొక్కలను వెంటనే తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రాజశేఖర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కాలనీని సందర్శించి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నగర్ ప్రముఖులు చట్టు సత్యనారాయణ, దిద్దు ప్రవీణ్ పాల్గొన్నారు.

# దివ్యాంగ సోదరులకు ట్రై సైకిళ్ల అందజేత

### వైరా ఎస్సై తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దివ్యాంగులకు అందజేత

వైరా టౌన్ సెప్టెంబర్ 21 (ప్రభాత వార్త)



పుట్టుకతోనే దివ్యాంగులై, పోలియో కారణంగా నడవలేని స్థితిలో ఉన్న ఇద్దరు సోదరులకు మానవతా దృక్పథంతో చేయూత అందింది. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రామ్‌నగర్ తండాకు చెందిన ధరావత్ అశోక్, ధరావత్ లక్ష్మణ్‌లకు రెండు ట్రై సైకిళ్లను అందజేశారు. అశోక్, లక్ష్మణ్ ఇద్దరూ పుట్టుకతోనే దివ్యాంగులు. పోలియో కారణంగా నడవలేని పరిస్థితిలో ఉండటంతో రోజువారీ అవసరాలకు సైతం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. వారి పరిస్థితిని తెలుసుకున్న వైరా నియోజకవర్గ సీపీఎం ఇన్‌చార్జి భూక్య వీరభద్రం, ఈ విషయాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు తన తల్లిదండ్రులు కీర్తిశేషులు పుష్పాల జగన్నాథం, పుష్పాల ఇందిరమ్మ జ్ఞాపకార్థం ఇద్దరు సోదరులకు ట్రై సైకిళ్లు అందించాలని నిర్ణయించారు. సోమవారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్, లక్ష్మణ్‌లకు రెండు ట్రై సైకిళ్లను అందజేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం తల్లిదండ్రుల జ్ఞాపకాలను కేవలం మాటల్లోనే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ద్వారా సార్థకం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. ట్రై సైకిళ్లు అందుకున్న సోదరుల ముఖాల్లో కనిపించిన ఆనందం అక్కడున్న వారిని కదిలించింది. ఇకపై కనీస అవసరాల కోసం ఇతరులపై ఆధారపడే పరిస్థితి కొంతవరకు తగ్గుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. తమకు అందించిన సహాయానికి అశోక్, లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సమయంలో చేయూతనందించడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, పమ్మి అశోక్, రత్నాకర్, కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, రాజశేఖర్, సీతారాములు, సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్యా సీతారాములు, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావ, గిరిజన సంఘం నాయకులు బోడ రఘు నాయక్ పాల్గొన్నారు.

## రావోజి తండా పంచాయతీలో స్వచ్ఛతాహి సే వ

కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



స్వచ్ఛతాహి సేవ 2026:కార్యక్రమంలో భాగంగా రావోజి తండా గ్రామపంచాయతీలోపాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, లో స్వచ్ఛతపై స్కూలు పరిసరాలు, టాయిలెట్స్, మెయిన్ రోడ్డు దగ్గర, శానిటేషన్ లో భాగంగా పరిసరాలు శుభ్రపరిచారు..తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, సానిటరీ వ్యర్థాలపై కార్యక్రమాలు చేపట్టటం, స్థానికులకు అవగాహన కల్పించారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించడం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ, కార్యదర్శి, కొండపల్లి అనిల్ కుమార్ స్కూల్ హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## కారేపల్లి పాత సొసైటీ కార్యాలయం వద్ద అన్నప్రసాదం

కారేపల్లి: సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కారేపల్లి పాత సొసైటీ కార్యాలయం వద్ద మిత్రుడు పరిటాల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయకుడి ఆశీస్సులతో కారేపల్లి ప్రజలతో పాటు సింగరేణి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి–సమృద్ధితో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించి, ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ, వోరికొర్ల వీరభద్రం, సామినేని తిరుపతిరావు, పొట్లకాయల మహేష్, యాకూబ్, సత్యనారాయణ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుకులకు చెక్కులు పంపిణీ

కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తో కలిసి మాదారం సర్పంచ్ అందజేశారు అనారోగ్యం రిత్యా పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చే నిధులు కొంత కొంత ఆసరాగా ఉంటుందని తెలియజేశారు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మాదారం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఉమా నరేష్ సహకారంతో సుమారు 150 మంది లబ్ధిదారులకు ఒక కోటి రూపాయలకు పైగా సీఎంఆర్ నిధులు అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు అనంతరం మాదారం గోవిందా తండ గ్రామాలకు సంబంధించిన పలు కీలక సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూమంగా కాసాని లక్ష్మీనారాయణ బట్టు నరసయ్య వంకుడోతు వీరన్న సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శవంతంగా హరిజనవాడ అంగన్వాడి కేంద్రం

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రం ను ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ సోమవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ, పిల్లల హాజరు శాతం, కేంద్రం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు, కిచెన్ గార్డెన్, ప్రీస్కూల్ నిర్వ హణ, పిల్లల ఆట వస్తువులు, త్రాగునీరు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన, తదితర అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశా రు. అంగన్వాడీ కేంద్రం ఆదర్శవంతంగా, కిచెన్ గార్డెన్ స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. అదే విధంగా పచ్చదనం, పరిశుభ్రత, ఆకుకూరలు, కూరగాయల పెంపకం పట్ల కూడా సిడిపిఓ సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, ఆయా, పిల్లలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ మెస్ చార్జీలను చెల్లించండి

**నిమ్మటూరిసెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి**

**ఏఐటియుసివిద్యాశాఖ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా**

సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త




మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న మెసేజ్ చార్జీలను, వెంటనేచెల్లించిసమస్యలను పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో, సోమవారం సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట సోమవారం కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ నక్క రాజేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు జూన్ నెల నుంచి రావలసిన మెస్ చార్జీలను, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ..1000 వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్నం భోజనం కార్మికులకు గత ప్రభుత్వంలో అల్పాహారం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. అలాగే అల్పాహార పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ వారితో నిర్వహిస్తా ఉన్నారని దీని తక్షణమే నిలుపుదల చేసి వంట కార్మికుల చేతనే అల్పాహారం పథకాన్ని కొనసాగించి, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని రామకృష్ణకోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రూ.పదివేల రూపాయల వేతనాన్ని తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత,కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ్మ, తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ రహీమ్మిన్స, మండల అధ్యక్ష కార్యదర్శులు కుంట వెంకమ్మ, మహాదేవ లక్ష్మి ్మ, కారం నాగలక్ష్మి ్మ, పూచి సీత, రత్నమాల, రాఘవమ్మ, సత్యవతి, సుజాత, మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి బసవయ్య, తలగారపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్గా రజిత బాధ్యతలు స్వీకరణ

సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ గా జి రజిత సోమవారం బాధ్యతల స్వీకరించారు. తొర్రూరు డిపోలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా (ఎస్ టి ఐ) గా విధులు నిర్వహించి పదోన్నతిపై అసిస్టెంట్ మేనేజర్ గా సత్తుపల్లి డిపోకు బదిలీ అయినారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ప్రవీణ్ తాండూర్ డిపోకు పదోన్నతి పై డిపో మేనేజర్ గా బదిలీ కావడంతో ఈ పోస్ట్ ఖాళీ అయింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ సమక్షంలో అసిస్టెంట్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సత్తుపల్లి డిపో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పదోన్నతిపై సత్తుపల్లి డిపోకు వచ్చిన రజిత ను డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డిపో అభివృద్ధికి ఉద్యోగుల సహకారంతో కృషి చేస్తాను అని అన్నారు.

## అక్షర తపస్వికి అక్షర "కిరీటం బిరుదు"

## సత్తుపల్లి వాసికి భద్రాచలంలో అరుదైన గౌరవం

సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

కవిత్వమనేది కేవలం పదాల కూర్పు కాదు, అది సమాజపు అంతరంగాన్ని తట్టిలేపే అక్షర ఆయుధం, మహాకవి శ్రీశ్రీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తున్న శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో భద్రాచలంలోని పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళావేదికపై సోమవారం జరిగిన 176వ జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనం అద్భుత ఘట్టాల నడుమ దిగ్విజయంగా జరిగిన ఈ సాహితీ సంగ్రామంలో సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన కవి పోతర్లంక జయరామ్ తన గళంతో, కలంతో సత్తా చాటి "అక్షర కిరీటి" బిరుదు అందుకున్నారు.సాహిత్య సౌరభాల సమ్మేళనంకి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి సుమారు 200 మందికి పైగా సాహితీ ప్రతిష్ఠులైన కవులు, రచయితలు ఈ వేడుకకు హాజరు కాగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి పార్థసారథి, అధికార ప్రతినిధి జి. వరలక్ష్మి ్మ లు హాజరయ్యారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ సమ్మేళనంలో సత్తుపల్లి కి చెందిన పోతర్లంక జయరామ్ గురు ఆవేదన అని వ్రాసిన తన యొక్క కవితనుచదివివినిపించారు. సమాజంలో గురువు పాత్ర, నేటి విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను హృద్యంగా అక్షర రూపంలోకి తెచ్చి సభికుల ప్రశంసలందుకున్నారు.భక్త రామదాసు వంశీయుల చేతుల మీదుగా ఘన సన్మానం....ఉపాధ్యాయ లోకం పట్ల తన కవిత ద్వారా అమూల్యమైన భావాలను వ్యక్తపరిచిన జయరామ్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు, భక్త రామదాసు వంశీయుల ఆధ్వర్యంలో జయరామ్‌కు "అక్షర కిరీటి" బిరుదుతో పాటు జ్ఞాపిక అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. భద్రాచలం గడ్డపై సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను జయరామ్ ఇనుమడింపజేశారు.అక్షరాల వెలుగులో సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్న కవుల కృషి ఎనలేనిది. జయరామ్ లాంటి కవులు ఇలాంటి జాతీయ వేదికలపై బిరుదులు అందుకోవడం సత్తుపల్లి సాహిత్య లోకానికి గర్వకారణం, పోతర్లంక జయరామ్ కు అక్షర కిరీటి బిరుదు రావడంతో సత్తుపల్లి మండలంలోని కవులు, శ్రేయోభిలాషులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త




సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని భవిరిశెట్టి సత్యవతి సూచనల మేరకు గంగారం సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో సత్యనారాయణపురం అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ మాస ఉత్స వాలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న బలవర్ధకమైనటువంటి పోషక ఆహార పదార్థాలను, గర్భిణీలు తల్లులు బాలికా కిషోర్ పిల్లలు ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ పద్మావతి సూచించారు. గర్భం దాల్చిన దగ్గర్నుంచి గర్భవతులు అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషకాహార పదార్థాలు, కోడి గుడ్డు,పప్పు,ఆకుకూరలతో, ఇతర రకాల వంటలతో మధ్యాహ్నం భోజనం క్రమం తప్పకుండా హాజరై భుజించినట్లయితే తల్లితో పాటు, పుట్టబోయే పిల్లలకు సైతం రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని సూపర్వైజర్ పద్మావతి మహిళలకు సూచించారు. ముందుగా పోషణ మాస ఉత్స వాలు సందర్భంగా తల్లులు గర్భిణీలు కిషోర్ బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. కేంద్రంలో పలువురు గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ సునీత కృష్ణ, గ్రామ సెక్రెటరీ శృతి, అంగన్వాడి టీచర్లు త్రివేణి, యశోద,కుమారి, అంగన్వాడి తల్లులు పిల్లలు హాజరైన వారిలో ఉన్నారు.

## చెన్నూరు లో ఉచిత మెగా వైద్య శిబిరం

కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



కీర్తిశేషులు కోడిశాన బాబురావు ట్రస్ట్ పేరు మీద వారి కుమారులు కొడిశాన వినోద్ కుమార్, కొడిశాన విజయ్ కుమార్, విజయవాడ సెంటిని డాక్టర్స్, చెన్నూరు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ సిబ్బంది సహకారంతో 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, కిడ్నీ సమస్యలు గుండెకు సంబంధించిన ఈసీజీ, 2 డి ఎకో (గుండె స్కానింగ్) బిపి, షుగర్ రక్తపరీక్షలు, పంటికి సంబంధించిన పరీక్షలు, ఇతర జనరల్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుని జీవిత కాలాన్ని పొడిగించుకొనుటకు అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది. రాబోవు రోజుల్లో అవసరమైన పరీక్షలతో పాటు, మెడిసిన్ కూడా అందజేస్తామని, కొడిశాన బాబురావు ట్రస్ట్ కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## అధ్వానంగా సత్తుపల్లి ఎస్సీ, ఎస్టీ హాస్టల్ పరిసరాలు

**విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టండి : బీజేపీ**

సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ బాలబాలికల హాస్టల్ పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తో అద్వానంగా ఉన్నాయని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. సత్తుపల్లి మున్సిపాలిటీలో ఉన్న ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ పరిసరాలను బిజెపి నాయకులు సోమవారం పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను పత్రికలకు విడుదలచేశారు.మున్సిపాలిటీకి సమీపంలోనే ఉన్న ఈ హాస్టల్‌లో అనేకమంది విద్యార్థులు నివసిస్తూ ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లి తిరిగి వస్తుంటారు. హాస్టల్ నుంచి వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలకు సరైన వీధి దీపాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా హాస్టల్‌కు సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి అడవిని తలపించే పరిస్థితి నెలకొందని ఈ ప్రాంతాలు దోమలు, పాములు, తేళ్లకు ఆవాసాలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌కు పక్కనే చెత్త పేరుకుపోవడం వల్ల పారిశుద్ధ్య సమస్య మరింత తీవ్రమవుతోందని హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను సంబంధిత మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు కోరుతున్నారు. హాస్టల్లో పరిశీలించిన వారిలోసత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బానోతు విజయ సత్తుపల్లి బీజేపీ నాయకులు, జొన్నలగడ్డ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ,మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,టౌన్ కార్యదర్శి సాయి వర్ధన్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వెదుళ్ల వీరబాబు, బండి ఆంజనేయులు,బట్టి శివ సాయిలు ఉన్నారు.



# అన్నదానంతో ఆధ్యాత్మిక సేవా స్ఫూర్తి

### వినాయక మండపాల్లో పూజలు.. భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన కార్పొరేటర్ డాక్టర్ బి.ఎస్.రావు జగన్నాథపురం, రుద్రంపూర్, గాజులరాంబస్తీలో అన్నదానాలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 – ప్రభాతవార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేళ.. ఆధ్యాత్మికతతో పాటు సేవా



కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత లభిస్తోంది. ఇందులో భాగంగా జగన్నాథపురం, రుద్రంపూర్, పాల్వంచ 6వ డివిజన్ గాజులరాంబస్తిలోని పలు వినాయక మండపాల్లో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ప్రముఖ వైద్యుడు, కార్పొరేటర్ డాక్టర్ బి.ఎస్.రావు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.



ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎస్.రావు మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలు భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలవడంతో పాటు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సామాజిక వేడుకలుగా మారుతున్నాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అన్నదానం ద్వారా సేవాభావం, సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొంటూ సమాజ శ్రేయస్సుకు తమ వంతు



సహకారం అందించాలని కోరారు. ఎక్కడికి వెళ్లినా ఆత్మీయ స్వాగతంకార్పొరేటర్‌గా డాక్టర్ బి.ఎస్.రావు ఎక్కడికి వెళ్లినా స్థానిక ప్రజల నుంచి ఆత్మీయ స్పందన కనిపిస్తోంది. ప్రముఖ వైద్యుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన అనుభవంతో పాటు, పదవిలో ఉన్నా లేకపోయినా వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమయ్యారనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సందర్భాల్లో అందుబాటులో ఉండటం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని



స్థానికులు పేర్కొంటున్నారు. వైద్యుడిగా సేవా దృక్పథంతో గుర్తింపు పొందిన డాక్టర్ బి.ఎస్.రావు.. ప్రస్తుతం కార్పొరేటర్‌గా తన బాధ్యతలను నిర్వహిస్తూ డివిజన్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తున్నారని చెబుతున్నారు. ప్రజా అవసరాలను గుర్తించి డివిజన్‌లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా కొనసాగేందుకు ప్రయత్నిస్తున్నారని అనుచరులు తెలిపారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాలకు రావడంతో ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. డాక్టర్ బి.ఎస్.రావు భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొనడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.




## వైకుంఠధామాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

గ్రామాల లోని వైకుంఠధామాల నందు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ ఎం.శ్రీనివాసరావుకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాల లోని వైకుంఠధామలలో నీరు, కరెంటు సౌకర్యం లేక చెత్తాచెదారంతో నిండి అపరిశుభ్రంగా ఉన్నాయని చెప్పారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవట్లేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వైకుంఠధామాల ఏర్పాటు కోసం లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్నాయని అన్నారు. తక్షణమే వైకుంఠధామ స్థలాలను శుభ్రపరిచి ఉపయోగకరంగా ఉండేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు, పురాణం దివాకర్, కొండ హర్షవర్ధన్, ధరావత్ వీరు నాయక్, గెల్లా చక్రపాణి, పిట్టల సూరిబాబు, బానోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

### దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 21)**

దుమ్ముగూడెం మండలంలోని ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు అధికారులను ఆదేశించారు సోమవారం దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు తొలుత పర్ణశాల వద్ద మిషన్ భగీరథ పంప్ హౌస్ ను పరిశీలించారు ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని నీటి సరఫరా మంచినీరు శుద్ధి చేసే యంత్రాలను ఆయన పరిశీలించారు మంచినీటి సరఫరా లో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి ప్రజలు ఇబ్బంది పడకుండా త్రాగునీటి సరఫరా చేయాలని సిబ్బందికి తెలిపారు గణేష్ విగ్రహాల నిమజ్జనానికి చర్యలు తీసుకోండి ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని



గోదావరి నది వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు అధికారులను చరవాణి ద్వారా ఆదేశించారు ఇటీవల పర్ణశాలలో నిమజ్జనాలకు అనుమతులు లేవంటూ అధికారులు ప్రకటించారు దీంతో స్థానికులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనాల కొరకు అనుమతులు ఇవ్వాలంటూ ఎమ్మెల్యేను ఆశ్రయించారు సోమవారం ఎమ్మెల్యే పర్ణశాల గోదావరి వద్ద పరిస్థితులను పరిశీలించి భక్తులు తీసుకువచ్చే గణేష్ విగ్రహాల నిమజ్జనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడారు అనంతరం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దుమ్ముగూడెం గ్రామనివాసి బైరెడ్డి సీతారామారావు ఇంటికి వెళ్లారు అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ పిలక వెంకట రమణారెడ్డి గడ్డం బాలాజీ లంక ప్రసాద్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వి.బి.జి పథకం ద్వారా ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

వి.బి.జి పథకం ద్వారా కూలీలకు ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కే.వి. రామిరెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావం వలన వ్యవసాయ పనులు లేనందున కూలి మీద ఆధారపడి జీవించేవారు ఆదాయం మార్గాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఉద్యాన పంటలు, లేదా ఫాంఫాండ్స్ (అంటే చెలిమ, నీటిగుంటలకు )మాత్రమే పనులు కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలం లోని అనేక గ్రామాల్లో ఇప్పుడు రైతులు ఎవరూ ఫాం ఫాండ్స్ నిర్మించుకోవడానికి సిద్ధంగా లేరని ఆయన చెప్పారు. అందువలన కూలీలకు పనులు దొరకక్క ఇబ్బందులు పడుతున్నారని, వేరే ప్రాంతాలలో కూడా పని చేయటానికి ఎక్కడా వ్యవసాయ పనులు దొరకక్క ఖాళీగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు ఉన్నాగాని కూలీలకి ఖర్చుపెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వి.బి.జి పథకం కింద కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు షేక్. మెహబూబ్, సభ్యులు సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పాసుపుస్తకమున్నా రైతు భరోసా రావడంలేదు..

### ప్రజావాణిలో రైతు ఫిర్యాదు.

**కొణిజర్ల సెప్టెంబర్ 21ప్రభాత వార్త:**

తనకు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నా కూడా రైతు బరోసా రావడం లేదని ఓ రైతు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదుచేసి ఆవేదన వ్యక్తం చేసినాడు. మండల పరిధిలోని సాలె బంజర గ్రామానికి చెందిన గిరిజన రైతు లకావత్ దేవేందర్ కు య 4.37 లకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నది. కేవలం య 1.37లకే రైతు బరోసా పడుతుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. 2022 లో అధికారులు పట్టా ఇచ్చారని రైతు బరోసా మాత్రం 3 ఎకరాలకు రావటం లేదన్నారు. గతంలో అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని అధికారులు విచారణ




న్యాయం చేయాలని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# త్వరలో సత్తుపల్లికి గోదావరి జలాలు

### సత్తుపల్లి ట్రంకు పనులు సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకుందాం

### 25 రోజుల్లో ట్రంకు పనులు పూర్తి చేయాలి : మంత్రి తుమ్మల



సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను త్వరలో సత్తుపల్లి ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించుకొని రైతులకు సాగునీరుఅందించ నున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామ సమీపంలో1. 78 కిలోమీటర్ల దూరం నిర్మించిన టన్నెల్ను ను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ లతో కలిసిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ టన్నెల్ లైనింగ్ పనులు, కెనాల్ లైనింగ్ ,రోడ్ క్రాసింగ్ పనులు రానున్న 25 రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని సీతారామ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఏజెన్సీలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆదేశించారు. భూసేకరణ సంబంధించి నిధులు సైతం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 45 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఇంకా ఏమన్నా అవసరం ఉంటే కలెక్టర్ ద్వారా తెలియజేస్తే విడుదల చేయదానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు. సత్తుపల్లి ట్రంకు115 కిలో మీటర్ల నిర్మాణాలకు 1300 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఈ ట్రంకు ద్వారా సత్తుపల్లి ఏనూకూరు దమ్మపేట అశ్వరావుపేట మండలాలకు దాదాపు లక్ష50 వేల ఎకరాల భూములకు సాగునీరు అందించడం జరుగు తుందని మంత్రి వివరించారు. సీతారామ ప్రాజె క్టు ఇంజనీరింగ్ అధికారులు కష్టపడి అహర్నిశలు పనిచేసే అనుకున్నా సమయానికి పనులు పూర్తి చేసినందుకు ఇంజనీరింగ్ అధికా రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. మిగిలిన పనులు కూడా 25 రోజుల్లో పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని ఈ ట్రంకు ప్రారం భానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లాచేతుల మీదుగా ప్రారంభించుకుందాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ సందర్భంగా అధి కారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీతా రామ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పలువురు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.



## గిరిజన ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ మంచి వేదిక :

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

భద్రాచలం, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త):

గిరిజనులు, గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే సేంద్రియ, అటవీ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి భద్రగిరి మార్ట్ దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి భద్రాచలంలోని భద్రగిరి మార్ట్‌ను ఆయన సందర్శించారు. మార్ట్‌లో లభిస్తున్న అటవీ, సేంద్రియ ఉత్పత్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు గుర్తింపు కల్పిస్తూ జీవనోపాధి మెరుగుపరిచే లక్ష్యంతో భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటుచేయడం అభినంద నీయమన్నారు. ఈ మార్ట్ ఏర్పాటులో ప్రత్యేక చొరవ చూపిన ఐటీడీఏ పీవో బి.రాహుల్‌ను అభినందించారు. గిరిజన మహిళా ఎస్‌హెచ్‌జీ సంఘాలు, సేంద్రియ పంటలు సాగు చేస్తున్న గిరిజన రైతుల ఉత్పత్తు లకు విస్తృత మార్కెట్ కల్పించడం ద్వారా స్థానిక కుటుంబాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.భద్రాచలం ప్రజలు భద్రగిరి మార్ట్‌ను సద్వినియోగం చేసుకుని గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని బక్కి వెంకటయ్య కోరారు.కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, భద్రగిరి మార్ట్ మేనేజర్ జయరాజ్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఎస్సైగా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన (11) పోలీస్ అధికారులు Sd.జలీల్, జె.రవి, Sk.ఖాసిం అలీ, కె.వెంకటేశ్వరరావు, కె.చెన్నారావు, ఎస్.శ్రీనివాసరావు, బి.పిచ్చయ్య, జి.హరి, ఎస్.వెంకట కోటిరెడ్డి, ఆర్.కాళహస్తి, బి.పెద రాజేందర్ లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్ళనున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, అసోసియేషన్ అధ్యక్షుడు హేమనాద్ పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో 2,700 గణేష్ విగ్రహాల నిమజ్జనం

### 1,200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లావ్యాప్తంగా సుమారు 2,700 గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.బుధవారం నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్, ఎన్ సీసీ, ఎన్ ఎస్ ఎస్ సుమారు 1,200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, ప్రమాదాలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు పోలీస్ కమిషనర్ సూచనలు గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా



పాటించాలి. నిమజ్జనం కోసం పోలీసులు ఏర్పాటు చేసిన నిర్దేశిత మార్గాల్లోనే ప్రయాణించాలి. ట్రాఫిక్ ఆంక్షలు, డైవర్షన్లను పాటిస్తూ పోలీసులకు పూర్తిగా సహకరించాలి. నిమజ్జన ఊరేగింపుల్లో అధిక వేగంతో వాహనాలు నడపడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు,మహిళల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.ఊరేగింపులో డీజేలు, భారీ శబ్దాలు , ప్రమాదకర విన్యాసాలకు దూరంగా ఉండాలి. వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించుకోవద్దు. చెరువులు, నీటి వనరుల వద్ద బారికేడ్లను దాటి నీటిలోకి వెళ్లరాదు. విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. ఊరేగింపు సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు పాల్పడరాదు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలి.

## అధ్యాపక సేవలో అరుదైన గౌరవం

### అంతర్ రాష్ట్ర వేదికపై తెలుగు జాతి కీర్తిని చాటిన డాక్టర్ రాంబాబు

### తమిళనాడులో జాతీయ స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న గిరిజన బిడ్డ

ఖమ్మం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



రెండు దశాబ్దాలుగా అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ విద్యార్థుల అభ్యున్నతికి విశేష సేవలందిస్తున్న ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ వాంకుడోత్ రాంబాబుకు అరుదైన గౌరవం లభించింది. తమిళనాడు రాష్ట్రంలోని తిరువారూర్ జిల్లా పేరాళం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు జాతీయ స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రదానం చేశారు.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని మారుమూల బొక్కల తండా నిరుపేద కుటుంబానికి చెందిన రాంబాబు, గత 20 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా సేవలందిస్తూ విద్యా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఆయన అధ్యాపక సేవలను గుర్తించిన తమిళనాడు రాష్ట్ర రిజిస్టర్డ్ సంస్థ తమిళనాడు ఎక్సలెంట్ ఉపాధ్యాయ సంఘం, శ్రీ శంకర అండ్ శారద ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ అధ్యాపకుల సత్కార కార్యక్రమాన్ని నిర్వహించింది.తిరువారూర్ జిల్లా పేరాళం పట్టణంలోని శంకర మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ఎమ్మెల్యే డాక్టర్ వి. విగ్నేశ్వరన్ చేతుల మీదుగా డాక్టర్ రాంబాబు ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వరీ నారాయణన్, తమిళనాడు రాష్ట్ర మత్స్య శాఖ కార్యదర్శి వి.ఆర్. ఇళయరాజా, నాగపట్నం జిల్లా కార్యదర్శి ఎన్.ఆర్. అరుల్ కుమార్, మదర్ గ్లోరీ వ్యవస్థాపకులు ఎం. ఆంటోయిన్, ఈ జి పి ఎస్ ఇంటర్నే షనల్ స్కూల్ ఎండీ కరికలన్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మారుమూల తండా నుంచి విద్యా రంగంలో ప్రస్థానం ప్రారంభించి, రెండు దశాబ్దాల అధ్యాపక సేవలతో అంతర్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ రాంబాబును పలువురు అభినందించారు. ఆయన సాధించిన ఈ అవార్డు గిరిజన యువతలో విద్య పట్ల మరింత స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త)

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఐఏఎస్ ఈరోజు పరిశీలించారు.ఇళ్ల నిర్మాణ పనులు ఏ దశలో కొనసాగుతున్నాయి, ఇప్పటివరకు ఎంత మేరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు.



లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సంబంధిత ఏర్పాట్లపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వెలుగుమట్లలో నిర్మించనున్న దవాఖాన, కమ్యూనిటీ హాల్, పార్క్, అంగన్‌వాడీ కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ తదితర మౌలిక వసతుల కోసం కేటాయించిన ప్రదేశాలను కూడా కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ శ్రీనివాసులు, కేఎంసీ ఈఈ మురళి, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా, సైబర్ చట్టాల పై ప్రత్యేక శిక్షణ

## పిల్లల అక్రమ రవాణా నిర్మూలనలో అంగన్వాడీ టీచర్స్ కీలక పాత్ర

కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త





మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద నేరమని దానిని నియంత్రించే క్రమంలో అమలవుతున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ఉమ అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిషు సంక్షేమ శాఖ కామేపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ కి కి మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, అక్రమ రవాణా చట్టాలపై మండల పరిధిలోని ఆ ప్పాయి గూడెం రైతు వేదిక వద్ద సోమవారం ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన శిక్షణా కార్యక్రమంలో సిడిపిఓ సర్పంచ్ దండు ప్రవీణ్ లు మాట్లాడుతూ ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయి లు మహిళలు ఈ అక్రమ రవాణాకు గురి అవుతున్న విషయం విధితమే అన్నారు.. యువత సెల్ ఫోన్ మోజులో పడి పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్, మెసేంజర్ లాంటి సోషల్ మీడియా లో పోస్ట్ చేసినప్పుడు, సైబర్ ట్రాఫికర్స్ ఫోటోలను డౌన్లోడ్ చేసి, మార్ఫింగ్ చేసి, అమ్మాయిలను మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్న విషయం గమనించాలన్నారు. దీనిపై అవగహన పెంచుకున్న అంగన్వాడీ టీచర్స్ మదర్స్ మీటింగ్ లలో తెలియపరచాల్సి ఉంటుందన్నారు.ఏదైనా సమస్యలు వస్తే 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. చట్టాలను అనుసరించేటప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు జరిగిన, అమ్మాయిలు మహిళలపై ఎలాంటి క్రైమ్ జరిగిన సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయాలి. ఈ శిక్షణ అనంతరం గ్రామ కమిటీలలో ఈ విషయాలపై అవగాహనా కల్పించాలి అని సూచించారు. జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజ్వల : ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ స్థాపించబడింది. పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 35000 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు మహిళా శిషు సంక్షేమ సంస్థ ఖమ్మం ద్వారా మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్స్ కి అక్రమ రవాణా, సైబర్ ఆధారిత అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ సంబంధిత చట్టాలు బి ఎన్ ఎస్ భారతీయ న్యాయ సంహిత చట్టం 2023. ఐటిపిఏ అనైతిక అక్రమ రవాణా నిరోధక చట్టం 1956. పి ఓ సి ఎస్ ఓ బాలబాలికల లైంగిక నేరాల సంరక్షణ చట్టం 2012. బాల్య వివాహల నిషేధ చట్టం 2006. జే జే ఏ బాలల న్యాయ చట్టం 2015.ల గురించి వివరిస్తూ ముఖ్యమైన సెక్షన్స్ ను నోట్ చేయడం జరిగింది. సమస్యలు ఎదురైనప్పుడు ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి 112 ఇంటిగ్రెటెడ్ టోల్ ఫ్రీ నెంబర్ (పోలీస్, చైల్డ్ లైన్, ఏదయినా క్రైమ్) 1930 సైబర్ క్రైమ్, 181 మహిళా హెల్ప్ లైన్. 1908 డ్రగ్స్ అండ్ నార్కోటిక్స్. మహిళలు, పిల్లలు, సమాజం ఏదైనా సమస్య ను ఎదురుకున్నప్పుడు సంబంధిత టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాల హెల్ప్ లైన్ ల గురించి వివరిస్తూ అవి ఎలా పని చేస్తాయో వివరించారు మీరే మాట్లాడలేదుగాశిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్స్ తో సమాజ జాగృతి సంఘము ను ఏర్పాటు చేసి, సమస్య లను రిపోర్ట్ చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమం లో ప్రజ్వల కోఆర్డినేటర్ లు భూపాల్, నాగరాణి ఐసిడిఎస్ సూపర్ వైసర్ లు, సత్య షీలా, దేవేంద్ర , కృష్ణ కుమారి మరియు సింగరేణి మండల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# టీజేజేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ భావుసింగ్

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: భావుసింగ్ నాయక్

న్యూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త




:తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజేజేఏసీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గార్లఒడ్డు గ్రామానికి చెందిన గుగులోత్ భావుసింగ్ నాయక్ నియమితులయ్యారు.టీజేజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తొంగరి కరుణాకర్..రాష్ట్ర ప్రధా న కార్యదర్శి బత్తుల గణేష్లు..భావుసింగ్ నాయక్‌ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భావుసింగ్ నాయక్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి జిల్లా అ ధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగిం చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీ స ు కె ళ్తా స న్నా ర ు . జ ర్న లి స్ట ు ల హక్కులు..సంక్షేమం..వృత్తిపరమైన ఇబ్బందు లపై ని రంతరం స్పందిస్తూ వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సి న సంక్షేమ పథకాలు..సౌకర్యాలు..ఇతర ప్రయోజనాల విషయంలో అవ సరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా :జిల్లాలోని జర్నలిస్టులందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం పనిచేస్తానని భావుసింగ్ నాయక్ తెలిపారు.జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తూ వారి హక్కుల పరిరక్షణ కోసం టీజేజేఏసీ తరఫున నిరంతరం పోరాడుతానన్నారు.రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుం డా జిల్లాలో టీజేజేఏసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.తనకు ఈబాధ్యత అ ప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు తొంగరి కరుణాకర్..రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్లకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని జర్నలిస్టులు..టీజేజేఏసీ నాయకులు..సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుకు సాగుతానని గుగులోత్ భావుసింగ్ నాయక్ వెల్లడించారు.

# రైతుబంధు కోసం రైతు ఎదురుచూపులు

## వన్‌బీలో భూమి వివరాలు లేక నిలిచిన సాయం. ప్రజావాణిలో ఎంపీడీవోకు రైతు వినతి

ఏన్కూరు, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త

:రైతుబంధు సాయం కోసం ఓ రైతు కొంత కాలంగా ఎదురుచూస్తున్నాడు.మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రా మానికి చెందిన రైతు ఉదారపు నాగేశ్వరరావు తన భూమికి సంబంధించిన వివరాలు వన్‌బీలో నమోదు కాకపోవ డంతో రైతుబంధు పథకం సాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తన భూమి వివరాలను వన్‌బీలో న మోదు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ..గత కొంతకాలంగా తహసీల్దార్ కార్యాలయంలో పలుమా ర్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ సమ స్య పరిష్కారం కాలేదని తెలిపారు.దీంతో సోమవారం ఏన్కూరు మండ ల పరిషత్ కార్యా లయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తన సమస్యను వివరించారు.ఈ సంద ర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పల్లి భాగ్యశ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు.తన భూ మి వివరాలను వన్‌బీలో నమోదు చేయించి..రైతుబంధు సాయం అందేలా సంబంధిత అధికారులతో చర్యలు తీ సుకోవాలని



కోరారు.సమస్యను పరిశీలిస్తాం..రైతు అందించిన వినతిపత్రంపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించారు.సమస్యను పరిశీలించి, సంబంధిత అధికా రులతో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# డీజేలు వాడితే ఉపేక్షించేది లేదు..

## రామకృష్ణ పురం లో డీజే సీజ్, ఇరువురి పై కేసు నమోదు

... చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 21



మండలంలో వినాయక చవితి వేడుకల్లో డీజే లు వాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జి నరేష్ తెలిపారు మండల పరిధిలోని రామ కృష్ణాపురం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్ సిస్టం ను సోమవారం సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేశారు... వినాయక ఉత్స వాల సందర్భంగా డీజే సౌండ్స్ కు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా డీజే నిర్వహించడం చట్టవిరుద్ధమని ఆయన హెచ్చరించారు వినాయక విగ్రహాల వద్ద బాణా సంచా కాల్చడం నిషేధం మన్నారు ఉత్స వాల సమయంలో యువత జాగ్రత్తలు పాటిస్తూ ఊరేగింపు జరిగే సమయంలో చిన్న పిల్లలు, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు మద్యం సేవించి సంబరాల్లో పాల్గొని ఎదువటి వారిపై దాడి చేయడం , పాత రాజకీయ గొడవలను రెచ్చ గొట్టే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు యువత దూరంగా ఉండాలని అన్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్




వైరా టౌన్ సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)

కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో"లీగల్ అవేర్‌నెస్ మోటివేషన్ – యంగ్ మైండ్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. 9వ, 10వ తరగతుల బాలురు మరియు జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమంలో పి ఓ సి ఎస్ ఓ చట్టం, మైనర్లకు వర్తించే చట్టపరమైన సెక్షన్లు, శిక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చట్టపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం, బాధ్యతాయుతమైన ప్రవర్తన, మంచి విలువలు, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఎలాంటి తప్పులకు పాల్పడకుండా, మంచి ఆలోచనలు మరియు ఉన్నతమైన విలువలతో విద్యను అభ్యసిస్తూ సమాజానికి ఉపయోగపడేమంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. సీఐ వెంకట ప్రసాద్,వైరా ఎస్సై పుష్పాల రామారావు, కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి, ఎం ఈ ఓ చావా శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ పాల్గొన్నారు.

# గణనాథుడే ప్రకృతి స్వరూపం మహా అన్నదానం

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

పండితాపురం గ్రామం లోని కొత్త కాలనీ సెంటర్ లో మహా అన్నదాన కార్యక్రమాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కొండాయి గూడెం పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమం తరావు సోమవారం ప్రారం భించారు. అన్నదాన దాత ఉస్మాన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు షేక్ రబ్బానీ పాషా మీరాబీ, నిర్వహించారు .మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గణపతి అంటేనే ప్రకృతి స్వరూపమని, ప్రత్యేక పూలు కావాలని పూజ చేయాలని లాంటి నియమాలు లేవని మనకు కనిపించే ప్రతి చెట్ల ఆకులతోనూ మొక్కలతోనూ, గణపతిని పూజించవచ్చని, అందుకే మట్టితో తయారైన గణనాథుడు నవరాత్రుల తర్వాత మళ్లీ గంగమ్మ ఒడిలోకి వెళ్లడం అంతేకాకుండా బుద్ధిలో వినయంలో గణనాధుని మించిన దేవతలు లేరని పురాణాలు చెబుతున్నాయి.మహా శరీరంతో ఉన్నప్పటికీ, వినయ విధేయతలతో తన తల్లిదండ్రులను మెప్పించి దేవతల అందరికంటే ముందు పూజలు అందుకుంటున్నాడు. అందరికి అగ్రగామిగా నిలిచాడు.గణనాథుని సేవించడం వలన సర్వ విఘ్నాలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు.గణపతి సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆ వినాయకుని ఆశీర్వాదాలు ఎల్లప్పటికీ ఉండాలని, గణనాథుని ఆశీర్వాదం వలన గ్రామాలు పల్లెలు, ప్రతి కుటుంబం పచ్చగా, పచ్చని పైరులతో పాడిపంటలతో కళకళలాడాలని కోరుకుంటున్నట్లు, ఈ కార్యక్రమంలో మీరాబి, చంద్రు, కొమ్మినేని పుల్లయ్య,మొగిలి శ్రీను, ఉపగండ్ల వీరభద్రరావు,శీలం పుల్లయ్య,దేరంగుల తిరుపయ్య, పాటిబండ్ల ప్రసాద్,భూక్యా నాగేంద్రబాబు,తురక బిక్షం, రాయల నాగ శంకర్, మంజుల వెంకన్న,చల్ల మల్లయ్య,బానోతు లక్ష్మ,బాదావత్ నాగరాజు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## కమలాపూర్ పిఏసిఎస్ మొక్కజొన్న కొనుగోళ్లలో అక్రమాలు

### రైతులకు న్యాయం చేయాలని ఎంపీడీవోకి వినతి...

ప్రభాత వార్త.కమలాపూర్

మండలంలో పిఏసిఎస్ ద్వారా ఈ ఏడాది ఏప్రిల్‌మే నెలల్లో కొనుగోలు చేసిన మొక్కజొన్నల విషయంలో తీవ్ర అక్రమాలు జరిగాయని, రైతులకు న్యాయం చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు.ఈ కొనుగోలు ప్రక్రియలో దాదాపు 233 మంది రైతులకు 1200 రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు తక్కువగా చెల్లించారని, అలాగే 800 మందికి పైగా రైతులకు సంబంధించిన ట్రక్ షీట్ రవాణా డబ్బులు నేటికీ చెల్లించలేదని, కొందరికి గన్నీ బ్యాగులకు రావలసిన మొత్తాన్ని కూడా జమ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గతంలో జూన్ 3వ తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అప్పుడు జ్యోతి గోడౌన్ నిర్వాహకులు బాధిత రైతులకు త్వరలోనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని గుర్తు చేశారు. కావున అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత రైతులందరికీ రావలసిన బకాయిలు చెల్లించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రిక్కల నారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ తిరుపతి, నకీర్త రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.




## కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ఫలితం:

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*ధర్మసాగర్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సుష్మిత గార్డెన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెసరు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన నూతన మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీ



పేరు చెప్పుకుని ఊరేగితే తన వద్ద నడవదని, కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ఫలితం ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేస్తూ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి సైనికుల్లా పనిచేయాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. తనకు వచ్చిన రూ.14.70 కోట్ల ఎంపీ నిధుల్లో దాదాపు రూ.12 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించామని తెలిపారు. ఎంపీ నిధులపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.వరంగల్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, రైల్వేలు, జాతీయ రహదారులు, విద్య, కాకతీయ యూనివర్సిటీ, మామునూరు విమానాశ్రయం తదితర అంశాలపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపవద్దు

ప్రభాతవార్త సుబేదారి:

రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలను చైతన్యపరచడం కోసం హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ లో నెలకొల్పబడిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ట్రాఫిక్ ఏసిపి గి.సత్యనారయణ గారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సుమారు 150 మంది వాహనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.

# రెండవ దఫా భూ సేకరణ లో ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి

### అడవి మద్దులపల్లి రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన,

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ లో భాగంగా కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి లో మరోసారి భూ సేకరణ కు ప్రభుత్వం సర్వే చేపట్టడంతో రైతులు తమ సాగు భూములు కు ఆరు సంవత్సరాల క్రితం ప్రకటించిన పరిహారం అవార్డు తో సంబంధం లేకుండా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు ఇరవై ఐదు లక్షల రూపాయల పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం భూ



నిర్వాసిత రైతులు కలెక్టరేట్ ఎదుట తమ భూములకు సరైన పరిహారం అందించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ దివాకర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ లు మాట్లాడుతూ నిర్వాసిత రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం




అందించాలి అని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ అడవి మద్దులపల్లి లో ప్రస్తుత భూ సేకరణకు నూతన అవార్డు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకుల తండా సర్పంచ్ రెడ్డి , మద్దులపల్లి మాజీ సర్పంచ్ జార గోపయ్య,కల్తీ ప్రవీణ్,మారం వెంకటప్ప రెడ్డి, కోనేటి కృష్ణ, సత్తి పాపయ్య, వెంకటేష్, వీరాస్వామి, చిన్న , వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో..లంబోదరుని పూజలు

ఏన్కూరు,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

:మండల కేంద్ర మైన ఏన్కూరులో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కొనసాగుతున్నా యి.ఈ ఉత్సవాల్లో భాగంగా..రామాలయం వీధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎస్.బి.ఐ)బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కూరాకుల రామారావు..కృష్ణకుమారి దంపతులు పీఠాలపై కూర్చొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి ప్రీతికరమైన మారేడు,బృహతి,మాచీ,గరిక,ఉమ్మెత్త, రేగు,ఉత్తరేణి,తులసి,మామిడి,గన్నేరు,విష్ణుక్రాంత,దానిమ్మ,దేవదారు,మరువం,వావిలాకు,జాజి,దేవకాంచనం,జమ్మి,రావి,తెల్లమద్ది,జిల్లేడు తదితర పత్రాలతో విశేష పూజలు చేశారు.కాణిపాక వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ విఘ్నేశ్వరునికి ప్రత్యేక అర్చనలు..అభిషేకాలు



నిర్వహించారు. అనంతరం స్వామివారికి చక్కెర పొంగలి..లడ్డూలు..ఉండ్రాళ్లు..శనగ గుగ్గిళ్లు..పులిహోర తదితర నైవేద్యాలను సమర్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.భక్తిగీతాలతో..ఆధ్యాత్మిక సందడి :గణనాథుడి నామస్మరణతో మండపం పరిసరాలు మారుమోగాయి.భక్తిగీతాలు..డప్పుల మోత..మైక్‌సెట్‌ల ద్వా రా వినిపిస్తున్న భక్తి గీతాలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఉదయం నుంచే గణపతి నామ స్మరణ..భక్తిగీతాలు వినిపించడంతో ఏన్కూరులో పండుగ వాతావరణం నెలకొంది.చిన్నారులు..యువత నిర్వహి స్తున్న నృత్యాలు..పాటలు..ఇతర సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ప్రతిభ కనబరిచి న చిన్నారులు..యువతను ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులతో ప్రోత్సహిస్తున్నారు.మండపం వద్దకు మహి ళలు..యువత, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో సందడి నెలకొంది.ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు..ఈ సందర్భంగా కూరాకుల రామారావు..కృష్ణకుమారి దంపతులు మాట్లాడుతూ..విఘ్ననాయకుడి కృపాకటాక్షాలతో గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో..ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరి సహకారంతో మరింత వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్ర మంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు,యువత,భక్తులు పాల్గొన్నారు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 21(ప్రభాత వార్త )

వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని (నో డీజే పర్మిషన్ ), ఉత్సవ కమిటీ నిర్వాహకులు తొందరపడి డీజేలకు అడ్వాన్సులు ఇచ్చి నష్టపోవద్దని ఎస్ వి రమణ మూర్తి ఖమ్మం టౌన్ ఏసిపి. తెలియచేసినారు ఖమ్మం టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండపాల వద్ద గానీ, నిమజ్జన ఊరేగింపులో గానీ డీజే డీజే లు పెట్టిన ఎలాంటి ఘర్షణలకు దిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.పోలీసు శాఖకు సహకరిస్తూ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారుఏదైనా సమస్య ఉంటే 100 కి డయల్ చేయాలని తెలియజేసినారుఈ కార్యక్రమం లో అర్బన్ సీఐ భాను ప్రకాష్, వన్టౌన్ సీఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ బాలకృష్ణ, 3 టౌన్ సిఐ మోహన్ బాబు , పట్టణ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరుకండి

### కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి శాస్త్రవేత్తలతో రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి సోమవారం తెలిపారు.



ఎల్ నినో ప్రభావం, పత్తిలో మొక్కల సంరక్షణ చర్యలు, పురుగుమందుల అవశేషాలపై అవగాహన, పురుగు మందుల ఆమోదిత వినియోగము తదితర అంశాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి, రైతుల నుండి అభిప్రాయ సేకరణ కూడా జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని రైతులు ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని, సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## భూ సమస్యలకు ఫుల్‌స్టాప్ ఎప్పుడు?

**అటవీ-రెవెన్యూ శాఖలు కలిసి పరిష్కరించాలి: కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



అటవీ-రెవెన్యూ శాఖల మధ్య సమన్వయంతో భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఐడీఓసీలో సోమవారం భూ సమస్యలు, సర్వేలు, భూసేకరణ, అటవీ భూముల మళ్లింపుపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ సర్వేలు, సరిహద్దు వివాదాలను క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పరిశీలించి గడువులోగా నివేదికలు ఇవ్వాలని సూచించారు. పాపకొల్లు భూ వివాదం, అశ్వాపురం పరిధిలో గిరిజనుల భూములు, ఎండోమెంట్స్ భూముల సరిహద్దులపై ప్రత్యేకంగా సమీక్షి ంచారు. ఎన్హెచ్930పి, సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ భూముల మళ్లింపు, సీఏ భూముల ప్రతిపాదనలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్, పోలవరం బ్యాక్‌వాటర్స్, సింగరేణి సీఏ భూముల అంశాలపైనా అధికారులతో చర్చించారు. భూ సర్వేలు, సరిహద్దుల నిర్ధారణ, పెండింగ్ వివాదాల పరిష్కారంలో జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

పోషకాహార లోపం లేని గర్భిణీ లక్ష ్యంగా సిబ్బంది పనిచేయాలి

## అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ విజయకుమారి ఆకస్మిక తనిఖీలు

**చిరుధాన్యాలు ఆరోగ్యకరం లీలా ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 21)



పోషణ మాసోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలం రాజుగుంపు గ్రామంలో సోమవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీలు బాలింతలు చిన్నారులు కిశోర బాలికలు కుటుంబ సభ్యులకు పోషకాహారం ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీడీపీఓ విజయకుమారి మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రాల్లో అందుతున్న పోషకాహారం స్టాక్ వివరాలు కోడిగుడ్ల సరఫరా వాటి బరువు తదితర అంశాలను పరిశీలించారు అంగన్వాడీ కేంద్రాల్లోని కోడిగుడ్ల స్టాక్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా సీడీపీఓ విజయకుమారి మాట్లాడుతూ గర్భిణీలలో పోషకాహార లోపాన్ని నివారించి ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడటం లక్ష ్యంగా అంగన్వాడి సిబ్బంది పనిచేయాలని సూచించారు గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు గర్భిణీలు బాలింతలు ప్రోటీన్లు విటమిన్లు ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు శిశువు జన్మించిన అనంతరం మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత వయస్సుకు తగిన అదనపు ఆహారాన్ని ప్రారంభించాలని ఆమె సూచించారు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా చిన్నారుల ఆరోగ్యానికి ఎదుగుదలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పోషకాహార పంపిణీ స్టాక్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ అవసరమని సూపర్వైజర్లకు సీడీపీఓ సూచించారు పోషణ మాసం సందర్భంగా తల్లిబిడ్డ ఆరోగ్యం పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంచేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు

**చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించిన ఎఫర్ట్ సంస్థ**

ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి లీలా మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాధాన్యత వాటిలో లభించే పోషక విలువలు ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు రోజువారీ ఆహారంలో స్థానికంగా లభించే చిరుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా పోషకాహారాన్ని మెరుగుపరుచుకోవచ్చని వివరించారు ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు వైవిధ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కుంజా సుశీల రాజేశ్వరి సౌమ్య సుశీల ఎఫర్ట్ సంస్థ ఫీల్డ్ స్టాఫ్ లీలా అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు

## నిధులు విడుదలైనా.. పరిహారం చెల్లింపుల్లో జాప్యం

**నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి**

**రైతులకు పరిహారం వెంటనే అందించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:




నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణలో నెలకొన్న జాప్యాన్ని తొలగించి, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం-పునరుద్ధరణ (ఆర్!!ఆర్) పనుల పురోగతిపై సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, తాజాగా మరో రూ.1,500 కోట్లు కలిపి రూ.2,550 కోట్లు విడుదల చేసినా.. వాటిలో అధిక భాగం లబ్ధిదారులకు చేరకపోవడంపై అధికారుల తీరును సమీక్షి ంచారు. విడుదలైన నిధులను ఖాతాల్లో ఉంచకుండా రైతులకు పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని, నిధుల కొరత ఉంటే వెంటనే ప్రభుత్వానికి అదనపు నిధుల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రైతులతో నేరుగా చర్చించి, నిబంధనల ప్రకారం వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులే మొదటి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. పెండింగ్ భూసేకరణపై కలెక్టర్లు ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను ఉన్నతస్థాయిలో పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, భద్రాద్రి కొత్తగూడెం నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండా!

**సమస్య ఏదైనా..**

**పరిష్కారం అయ్యే వరకు పట్టుదల**

**ఆరు నెలల్లోనే 21వ డివిజన్‌లో తనదైన ముద్ర**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ..**

**అధికారులతో సమన్వయంతో ముందుకు**



సుజాతనగర్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:

డివిజన్‌లో ఓ సమస్య వెలుగులోకి వస్తే.. దాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆగిపోకుండా, పరిష్కారం అయ్యే వరకు అనుసరించడం. ఆరోగ్యం, పారిశుధ్యం, పెన్షన్లు, రెవెన్యూ, పోలీసు శాఖకు సంబంధించిన సమస్యలతో పాటు స్థానిక వ్యాపారుల ఇబ్బందుల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడటం. ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవి కాదు.. ప్రజల సమస్యలకు అండగా నిలిచే బాధ్యత. ఈ ఆలోచనతో 21వ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి. ఎన్నికై ఆరు నెలల వ్యవధిలోనే డివిజన్‌లోని వివిధ సమస్యలపై దృష్టిసారించి, సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు పరిష్కారం కోసం నిరంతరం అనుసరిస్తున్నారు. ప్రజా సమస్య తన దృష్టికి వస్తే.. పరిష్కారం అయ్యే వరకు వదలకూడదన్న వైఖరితో ఆమె ముందుకు సాగుతున్నారు.

**ఉద్యమ వారసత్వం నుంచి రాజకీయ ప్రస్థానం**

వైద్య విద్యలో డిప్లొమా పూర్తి చేసిన శ్రావణికి పుట్టింటి నుంచి ఉద్యోగ నేపథ్యం ఉండగా, వివాహానంతరం అత్తగారి కుటుంబం నుంచి వచ్చిన ప్రజా ఉద్యమ నేపథ్యం రాజకీయ ప్రస్థానానికి పునాది వేసింది. సుజాతనగర్ ప్రాంత సీపీఎం ఉద్యమ నిర్మాత కామ్రేడ్ కాసాని ఐలయ్య ఉద్యమ సహచరుడు, సీనియర్ నాయకుడు చింతలపూడి రామారావు ప్రజా ఉద్యమ నేపథ్యం, భర్త చింతలపూడి సాయికుమార్ ప్రోత్సాహంతో ఆమె కమ్యూనిస్టు భావజాలం వైపు అడుగులు వేశారు.

సుజాతనగర్ మున్సిపాలిటీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అనంతరం 21వ డివిజన్ మహిళలకు రిజర్వ్ కావడంతో సీపీఎం తరఫున ఎన్నికల బరిలో నిలిచారు. కుటుంబానికి ఉన్న ప్రజా సంబంధాలు, స్థానిక పరిచయాలు, ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో విజయం సాధించారు.

**సమస్యలపై నిరంతర పర్యవేక్షణ**

ఎన్నికల ముందు ప్రజల్లో తిరిగిన శ్రావణి.. గెలిచిన తర్వాత కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. డివిజన్‌లో సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడటం, అవసరమైన ప్రతిపాదనలు పంపించడం, సమస్య పరిష్కారం అయ్యే వరకు దాని పురోగతిని పర్యవేక్షి ంచడం చేస్తున్నారు.

**పీహెచ్‌సీలో వైద్యుల కొరతపై..**

సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్యుల కొరత సమస్యను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్యుల కొరతను పరిష్కరించాలని అధికారులను కోరుతూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించారు.

**పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి..**

21వ డివిజన్‌లో పారిశుధ్య సమస్యలు తలెత్తిన ప్రాంతాలపై దృష్టిసారిస్తూ సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది పనితీరు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తున్నారు.

**పెన్షన్లు.. రెవెన్యూ సమస్యల పరిష్కారం..**

పెన్షన్లు అందక ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రెవెన్యూ శాఖ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా అధికారులతో సమన్వయం చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, స్థానిక రెవెన్యూ అంశాలకు సంబంధించిన ఇబ్బందులను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్తున్నారు.

**పోలీసు.. వ్యాపారుల సమస్యలపైనా స్పందన...**

డివిజన్ పరిధిలో పోలీసు శాఖకు సంబంధించిన సమస్యలు తన దృష్టికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నారు. అదే విధంగా స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తున్నారు.

**కుటుంబం.. ప్రజాసేవ.. రెండింటికీ సమన్వయం**

ఇద్దరు పిల్లలకు తల్లిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ప్రజా సేవకు సమయం కేటాయిస్తున్నారు శ్రావణి. వైద్య విద్యాభ్యాసం ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తూ కార్పొరేటర్‌గా చురుగ్గా వ్యవహరిస్తున్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యాలను సమన్వయం చేసుకుంటూ 21వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నారు.